www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 145 | గురువారం | 26 మార్చి 2026 | పేజీలు : 04 వెల ₹5

ఒక మంచి పని చేయడానికి మిమ్మల్ని ఒక మంచి స్థానంలో ఉంచింది దైవమే. అందుకే, "ఇచ్చేవాడు కృతజ్ఞతతో ఉండాలి" అని అంటారు. మీరు ఏదైనా ఇచ్చి, అది స్వీకరించబడినప్పుడు, మీరు కృతజ్ఞతతో ఉంటారు; "ఓహ్, నేను ఇవ్వగలిగే స్థితిలో ఉంచబడ్డాను. ఒకవేళ దేవుడు నన్ను కేవలం తీసుకోవడానికి అవతలి వైపు ఉంచి ఉంటే?" అప్పుడు అంత మంచిది కాదు. కాబట్టి నాకు ఇచ్చే స్థానం ఇవ్వబడింది – అదే ఒక గొప్ప విషయం. మీ కానుకలు స్వీకరించబడుతున్నాయి – దానికి మీరు కృతజ్ఞతతో ఉండాలి. మీ అంతరంగం లోని ఆత్మ, ఆసకల ప్రపంచానికి ప్రభువు. మరియు ఆయనే పుణ్య కార్యాల ప్రపంచాన్ని ఆనందిస్తాడు. మరియు ఆయన ఎల్లప్పుడూ అందరికీ మేలు జరగాలని కోరుకుంటాడు. శ్రేయస్సు యొక్క లోతైన భావన, దయ అనేవి ఆత్మ నుండి, దైవం నుండి వస్తాయి. కాబట్టి ఆ మంచి పనికి అతుక్కుపోకండి; "ఓహ్, నేను ఎంత మంచివాడిని". మంచివాడు ఎవరు? మీరు మంచివారు కాదు, కేవలం దేవుడు మాత్రమే మంచివాడు. ఏ మంచితనమైనా దైవత్వమే, ఏ మంచితనమైనా దైవత్వమే. ఇది తెలుసుకుని, మీరు శాంతితో విశ్రమిస్తారు. మరియు దైవభక్తి లేదా మంచితనం ఎన్నటికీ నశించదు, ఎందుకంటే అది శాశ్వతమైనది.

– గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ జీ





02

## ఇచ్చిన ఇళ్లల్లో ఉండాల్సిందే

లేదంటే కేటాయింపు రద్దు చేసి మరొకరికి ఇస్తాం

నెలాఖరుకు 1.12 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి.. జూన్ నాటికి మరో లక్ష

ఇందిరమ్మ ఇళ్ల కోసం టోల్‌ఫ్రీ నంబర్

శాసనసభలో మంత్రి పొంగులేటి వెల్లడి





# బంకుల్లో బారులు

## గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 30 శాతం బంకులు మూత

మిగిలిన 70 శాతం పెట్రోల్ బంకుల వద్ద చాంతాడంత క్యూలు

తెరిచి ఉన్న బంకుల్లోనూ ఒక పరిమితి మేరకే ఇంధనం

ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో చమురు సంస్థలు క్రెడిట్ సౌకర్యం నిలిపేయడమే బంకుల మూసివేతకు కారణం

గ్యాస్, పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదంటూ ప్రభుత్వ ప్రకటనలు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌కు కొరత లేదని అటు కేంద్ర ప్రభుత్వం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చెబుతున్నాయి! రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ బుధవారం ప్రకటన కూడా విడుదల చేసింది. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని.. కొన్ని పెట్రోల్ బంకులకు నిర్ణీత సమయానికి ట్యాంకర్లు చేరుకోకపోవడంతో నో స్టాక్ బోర్డులు



## రాష్ట్రంలో పెట్రో, గ్యాస్ కొరత లేదు

అపోహలు, వదంతులు నమ్మవద్దు

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టీకరణ

రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## శాసనసభలో సారా సమరం

**బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై దుమారం**



03

ఇప్ప సారాకు ఇందిరమ్మ పేరొద్దు!

మండిపడ్డ మంత్రులు.. తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్

ఇందిరను అవమానించారు: దుద్దిళ్ల

మహిళలందర్నీ కించపర్చినట్లే: సీతక్క

రికార్డు నుంచి రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యలు తొలగిస్తున్నట్లు ప్రకటించిన స్పీకర్

ఇప్ప పువ్వు సారా బ్రాండ్‌కు ఇందిరమ్మ పేరు పెట్టొద్దంటూ శాసనసభలో బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీనిపై మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సభలో గంట పాటు గందరగోళం నెలకొంది.

## అంతులేని అవమానాలు అందుకే రాజీనామా

రాహుల్‌గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణలో కాంగ్రెస్ నడుస్తోంది

గతంలో చంద్రబాబు, కేసీఆర్‌లపై పోరాటం చేశా

ఇప్పుడు రేవంత్‌రెడ్డిపై పోరాటం చేస్తా

మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి

03





## కవిత కొత్త పార్టీకి ముహూర్తం

తెలంగాణ ప్రజా జాగృతి పేరుతో పార్టీ

## శాసనసభాపతికి తాఖీదులు

పార్టీ మారారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలకు కూడా..

బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా జారీ

స్పీకర్ తీర్పును కొట్టేసి.. 9 మందిని అనర్హులుగా ప్రకటించాలని వాదన

పిటిషన్‌లో గూడెం మహిపాల్ రెడ్డిని మినహాయించిన బీఆర్ఎస్



04



## వందేమాతరంపై అనవసర ఆందోళన

**హోం శాఖ ఉత్తర్వుల్లో అలా చెప్పలేదు**

చట్టపరమైన చర్యలుంటాయని పేర్కొనలేదు

వందేమాతరం తప్పనిసరేం కాదు!

పిటిషన్‌ను విచారించలేం: సుప్రీంకోర్టు

దేశభక్తిపై బలవంతం చేయలేరన్న పిటిషనర్

జాతీయ గేయం విషయంలోనూ చేయలేరా?

పిటిషనర్‌ను ప్రశ్నించిన సీజేఐ

03

## దమ్ముంటే నువ్వే నాపై పోటీచేయాలి

బీఆర్ఎస్‌తో పొత్తు వ్యాఖ్యలు.. రాకేశ్‌రెడ్డి వ్యక్తిగతం

జవాబులు చెప్పలేక సభలో ప్రశ్నలు రాకుండా ఎత్తుగడలు

మీడియాతో ఇష్టాగోష్ఠిలో బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

ఎవరో ఎందుకు? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే సిద్దిపేటలో తనపై పోటీకి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేటలో హరీశ్‌రావుపై గెలిచిన వ్యక్తిని మంత్రిని చేస్తామన్న రేవంత్ వ్యాఖ్యలపై ఆయన ఈ విధంగా స్పందించారు. రేవంత్‌రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, సీఎం అయ్యేది కేసీఆరేనని ధీమా వ్యక్తం చేశారు.





04

## ఇరాన్‌తో సంప్రదింపులు

**యుద్ధం గెలిచేశాం**

ఇరాన్‌లో సరైన వ్యక్తులతోనే సంప్రదింపులు: డొనాల్డ్ ట్రంప్

## నిరంతరాయంగా క్షిపణి పేలుళ్లు

**దద్దరిల్లిన ఇరాన్, ఇజ్రాయెల్!**

ఇరాన్‌లోని బుషెహర్ అణుప్లాంటుపై దాడి

టెహ్రాన్‌లో నిరంతరాయంగా పేలుళ్లు

భారీగా ప్రతి దాడులకు దిగిన ఇరాన్



04



## సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

విద్యుత్ బకాయిలు మాఫీ చేయండి

డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ వినతి

# బంకుల్లో బారులు

మొదటి పేజీ తరువాయి

పెట్టారని, కొరత కారణంగా కాదని మంత్రి ఉత్తమ్ వివరణ ఇచ్చారు! జిల్లా కలెక్టర్, పోలీసులు, పౌరసరఫరాల శాఖ అధికారులు.. అందరిదీ అదే మాట. తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేయగా.. ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన తెలిపారు! కానీ.. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పెట్రోల్ బంకుల్లో 30 శాతం మేర మూతబడ్డాయి. తెరిచి ఉన్న ఏ పెట్రోల్ బంకు వద్ద చూసినా బారులు తీరిన కార్లు... ద్విచక్రవాహనాలు.. రోడ్లపైకి చేరిన క్యూలు.. ఇదీ పరిస్థితి.



బంకుల వద్ద పెట్రోల్ కోసం రెండు రోజుల నుంచి వాహనదారులు పడిగాపులు పడుతున్నారు. గంటలకొద్దీ క్యూల్లో నిరీక్షిస్తున్నారు. కొన్ని బంకుల వద్ద 2-3 గంటల వ్యవధిలోనే పెట్రోల్ అయిపోతుండడంతో నో స్టాక్ బోర్డులు పెట్టేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2400 బంకులు ఉండగా అందులో 700పైగా బంకులు ఖాళీ అయ్యాయి. ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో.. మార్చి నెలలో అయిల్ కంపెనీలు కచ్చితంగా నగదు చెల్లిస్తేనే పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లను పంపిస్తామన్న నిబంధనను చమురు సంస్థలు అమలు చేయడమే ఇందుకు కారణమని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రెడిట్ సౌకర్యాన్ని నిలిపివేయడంతో పాటు రూ.లక్షల్లో ఉన్న పాత బకాయిలు చెల్లిస్తేనే ఇండెంట్‌పై చమురు పంపిస్తామని అయిల్ కంపెనీలు స్పష్టం చేసినట్టు సమాచారం. నగరంలోని పలువురు యాజమానులు అలా డబ్బులు చెల్లించలేపోతుండడంతో సరఫరాలో అటంకాలు ఎదరవుతున్నాయని తెలుస్తోంది. కారణమేదైనాగానీ.. 30 శాతం బంకులు మూతబడ్డంతో మిగతా 70 శాతం బంకులపై దాదాపు 50 శాతం మేర అధికంగా భారం పడింది. దీంతో వాహనదారుల రద్దీని అదుపుచేసేందుకు బారికేడ్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ పోలీసులను సైతం మోహరించాల్సి వచ్చిందంటే పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. "చాలా మంది డబ్బాల్లో పెట్రోల్/డీజిల్ కొనుక్కెళ్తున్నారు.. చమురు కొరత ఉందన్న వదంతులు నమ్మి ఆందోళనతో ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు" అని అధికారులు అంటున్నారుగానీ.. పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న దృశ్యాలు అలా లేవు. తెరిచి ఉన్న ఏ బంకు వద్ద చూసినా వందల కొద్దీ వాహనాలు గంటలతరబడి బారులుతీరి ఉంటున్నాయి తప్ప.. డబ్బాలు పట్టుకుని ఉన్నవారు అరుదుగా కనిపిస్తున్నారు. చాలా బంకుల్లో అసలు అలా డబ్బాల్లో పెట్రోల్/డీజిల్ పోయడానికి నిరాకరిస్తున్నారు. వచ్చిన వాహనాలకు సైతం ట్యాంక్ మొత్తం నింపట్లేదు. ఒక పరిమితి మేరకే పోస్తున్నారు. అలా పోసినా కూడా కొద్దిసేపట్లోనే నిల్వలు నిండుకోవడంతో 'నోస్టాక్' బోర్డు పెట్టేస్తున్నారు. పెట్రోల్/డీజిల్ కోసం పెద్ద ఎత్తున వాహనదారులు బంకుల వద్దకు ఉదయాన్నే చేరుకోవడంతో.. బుధవారం పొద్దున 10 గంటలలోపే 20 శాతానికి పైగా బంకుల్లో ఇందనం ఖాళీ అయిపోయినట్లు తెలిసింది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 22న 3,024 కిలోలీటర్ల ఇంధనం అమ్ముడవగా.. తప్పుడు ప్రచారాల వల్ల 23న ఆ సంఖ్య రెట్టింపై 6,400 కిలోలీటర్లకు చేరుకుందని సీపీ సజ్జనార్ తెలిపారు. ఇలా డిమాండ్ పెరిగి, సరఫరా తగ్గడంతో.. స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే బస్సులు, వ్యాన్లు, ఆటోల డ్రైవర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అసలే పెట్రోల్, డీజిల్ దొరక్క ఇబ్బందులు పడుతుంటే.. కొన్ని పెట్రోల్ బంకుల్లో కేవలం నగదు చెల్లిస్తేనే పెట్రోల్ పోస్తామని, ఆన్‌లైన్ పేమెంట్లను అంగీకరించబోమని బోర్డులు పెట్టడం గమనార్హం.

### ఇంత కష్టకాలంలో ఆ నిబంధన ఎందుకు?

గుర్తుందా? విమాన పైలట్లకు అలసట తగ్గించడానికిగాను వారి విశ్రాంతి సమయాన్ని పెంచుతూ పలు నిబంధనలతో పౌర విమాన యాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) నిరుడు 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్'ను అమల్లోకి తెచ్చింది. కానీ, ఆ నిబంధనలను ఇండిగో సంస్థ పాటించకపోవడంతో.. గత ఏడాది డిసెంబరులో పలు విమానాలు రద్దయిపోయి, విమానాశ్రయాలన్నీ రద్దీతో బస్టాండ్లను తలపించాయి! దీంతో రంగంలోకి దిగిన డీజీసీఏ.. పైలట్ల వారాంతపు విశ్రాంతి నిబంధనలను తాత్కాలికంగా సడలించింది. కానీ, యుద్ధం కారణంగా అసలే ఇంధన సరఫరాపై ఆందోళనతో ప్రజలు ఇప్పటికే బిక్కుబిక్కుమంటున్న సమయంలో.. 'ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో నగదు చెల్లిస్తేనే పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లను బంకులకు పంపిస్తాం' అనే నిబంధనను ఇంత కచ్చితంగా అమలు చేయడం, బంకు యజమానులకు క్రెడిట్ సౌకర్యాన్ని నిలిపివేయడమే కాక పాత బకాయిలు చెల్లించాలని పట్టుబట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పైగా.. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు విమాన ప్రయాణికుల ప్రాణాలకు, వారి భద్రతకు సంబంధించిన అంశం. అలాంటి విషయంలోనే సర్కారు నిబంధనలు సడలించగా.. కేవలం ఆర్థికపరమైన ఈ విషయంలో చమురు సంస్థలు ఎందుకింత పట్టుదలగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు నిలదీస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆ నిబంధనను ఎత్తివేసి.. మూతబడ్డ పెట్రోల్ బంకులను వీలైనంత త్వరగా తెరిచే ఏర్పాట్లు చేయాలని, అప్పుడే పరిస్థితి అదుపులోకి వస్తుందని సూచిస్తున్నారు.

### ఐటీ ఉద్యోగులకు మళ్లీ వర్క్ ఫ్రం హోమ్

ఐటీ కారిడార్‌లో మళ్లీ వర్క్ ఫ్రం హోమ్ విధానం మొదలైంది! కరోనా సమయంలో ఈ విధానాన్ని అనుసరించిన కంపెనీలు.. ఇప్పుడు తాజాగా తలెత్తిన చమురు సంక్షోభం నేపథ్యంలో మరోమారు అదే నిర్ణయాన్ని తీసుకున్నాయి. రెండు రోజులుగా విప్రో, యాక్సెంచర్, టీసీఎస్ వంటి కంపెనీలు తమ ఉద్యోగులకు ఇంటి నుంచే పని చేసే వెసులుబాటును కల్పిస్తున్నాయి. కొన్ని కంపెనీలు మాత్రం.. 50-50 విధానం అనుసరిస్తున్నాయి. ఐటీ కంపెనీలన్నీ వీలైనంత మందితో వర్క్ ఫ్రమ్ హోం చేయిస్తే పెట్రోల్ బంకుల వద్ద హడావుడి బాగా తగ్గే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇంటి నుంచి పని చేయించుకోగలిగే అవకాశం ఉన్న అన్ని సంస్థలూ ఈ విధానంపై దృష్టి సారిస్తే 2-3 రోజుల్లోనే పరిస్థితి అదుపులోకి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు. హైదరాబాద్‌లో 9.5 లక్షల మంది ఐటీ ఉద్యోగులున్నారు. వీళ్లలో సగం మంది కార్లు, మిగిలిన సగం మంది బైక్‌ల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం పెట్రోల్ బంక్‌ల వద్ద క్యూల్లో వీరే ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారు

### గ్యాస్ పరిస్థితి మరీ ఘోరం..

గ్యాస్ విషయంలో కేంద్ర ప్రభుత్వం చెబుతున్న మాటలకు, తీసుకుంటున్న చర్యలకు మధ్య పొంతన ఉండట్లేదు. ఉదాహరణకు.. ఇండేన్ గ్యాస్ ఐవీఆర్ఎస్ విధానంలో గ్యాస్ బుక్ చేసుకునే విధానానికి స్వస్తి పలికింది. నిజంగా గ్యాస్ కొరతే లేకుంటే ఐవీఆర్ఎస్ బుకింగ్ ఎందుకు ఎత్తేయాలి? అనే ప్రశ్నకు సమాధానం లేదు. అలాగే.. పైప్‌డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) అందుబాటులో ఉన్న చోట ఎల్పీజీ వినియోగదారులంతా మూడు నెలల్లోగా దానికి మళ్లాలని.. లేదంటే గృహవినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్ల సరఫరాను నిలిపివేస్తామని కేంద్రం ప్రకటించింది. ఇక, వాణిజ్య గ్యాస్ కొరత సమస్య ఇప్పటికీ తీరనే లేదు. ఎక్కువ డబ్బులు పెట్టి గ్యాస్‌ను బ్లాక్‌లో కొంటున్న పలు హోటళ్లు, రెస్టారెంట్లు.. బిల్లులో ఆహారపదార్థాలతోపాటు గ్యాస్‌కు కూడా అదనంగా బిల్లులు వేస్తున్నాయి! దీంతో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ రంగంలోకి దిగి.. అలా వసూలు చేయడం చట్టవిరుద్ధమని, అలాంటి అదనపు బిల్లులను వినియోగదారులు చెల్లించాల్సిన పని లేదని ప్రకటించడం గమనార్హం. ఇక, "గృహ వినియోగ గ్యాస్‌కు కొరత అస్సలు లేదు.." అని ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఒక సిలిండర్ బుక్ చేసిన తరువాత రెండో సిలిండర్ బుక్ చేయడానికి 25రోజులు ఆగాలని ప్రభుత్వం చెబుతుండగా.. 30 రోజులు పూర్తయినా సిలిండర్ బుక్ కావట్లేదని చాలా మంది వాపోతున్నారు. చచ్చీచెడీ బుక్ చేసినా.. గ్యాస్ సరఫరాకు 20-25 రోజుల పైగానే సమయం తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. గ్యాస్ కష్టాలకు ప్రత్యామ్నాయంగా కరెంట్ కుక్కర్లు, ఇండక్షన్ స్టవ్‌లను వాడుతున్న వారు.. గిర్రున తిరుగుతున్న విద్యుత్తు మీటర్లను చూస్తే గుండె ఝల్లుమంటోందని చెబుతున్నారు.

### అమ్మకాలు మూడు రెట్లు పెరిగాయి

గడిచిన రెండు రోజుల్లో పెట్రోల్, డీజిల్ అమ్మకాలు రెండున్నర నుంచి మూడు రెట్లు పెరిగాయని.. తమ వద్ద ఉన్న స్టాక్ అయిపోవడంతోనే 'నో స్టాక్' బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్ విశ్వనాథ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీల వద్ద సరిపడా స్టాక్ అందుబాటులో ఉందన్నారు. కాగా.. సాధారణంగా జిల్లాల్లో రోజూ సగటున 12 వేల కిలో లీటర్ల పెట్రోల్, 15 వేల లీటర్ల డీజిల్ అమ్మకాలు జరుగుతుంటాయని, సోమవారం 15 వేల కిలోలీటర్లు, మంగళవారం 25 వేల కిలోలీ టర్ల పెట్రోల్ అమ్ముడుపోవడంతో కొరత ఏర్పడిందని హైదరాబాద్ జిల్లా చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ తెలిపారు.



# రాష్ట్రంలో పెట్రో, గ్యాస్ కొరత లేదు

## అపోహలు, వదంతులు నమ్మవద్దు

## డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలి సమావేశపు హాలులో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావులతో కలిసి గ్యాస్, పెట్రోల్ సరఫరాలను సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, గ్యాస్ నిల్వలు, పంపిణీలో ఎటువంటి ఇబ్బంది లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అపోహలు కలిగించే మాధ్యమాల కథనాలతో ఆందోళన చెందవద్దని వినియోగదారులకు సూచించారు. రెగ్యులర్ గా కొనుగోలు చేసే దాని కంటే, ఎక్కువగా కొని నిల్వ చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదాదారునికి కూడా పెట్రోల్, గ్యాస్ దొరుకుతుందనే భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కమిషనర్ కర్ణన్, పోలీసు కమిషనర్లు సజ్జన్నార్, సుధీర్ బాబు, ఆయిల్ కంపెనీల ఏజెన్సీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మండలానికో సోలార్ గ్రామం!

## ప్రతిపాదనలను పరిశీలిస్తున్నాం..

## 81 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా సోలార్ రూఫ్‌టాప్ అమలు: భట్టి



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రతి మండలంలో ఒక పల్లెను సోలార్ గ్రామంగా మార్చే ప్రతిపాదనలను పరిశీలించి, నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. బుధవారం శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఆయన సభ్యులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలనే యోచనతో సర్కారు ఉందని, దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా సోలార్ రూఫ్‌టాప్‌ను అమలు చేస్తున్నామని, 40,349 ఇళ్లలో 2 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌరఫలకాలను పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనలో ఏర్పాటు చేశామన్నారు. ఆ తర్వాత పీఎం కుసుమ్ కింద కాంపోనెంట్-సీలో 7.5 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌర ఫలకాలు ఏర్పాటు చేసి, 16,708 సోలార్ వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్తు సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఇళ్లకు సోలార్ రూఫ్‌ట్పపకు ఒక యూనిట్‌కు రూ.60 వేలు కేంద్ర ఆర్థిక సాయం లభిస్తుందని, అదే పీఎం కుసుమ్ కాంపోనెంట్-సీలో మొత్తం ప్రాజెక్టుకు వ్యయంలో 30 శాతం కేంద్రం సబ్సిడీగా అందిస్తున్నామన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో 6 నెలల్లోపు పథకాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు.

# ఇచ్చిన ఇళ్లల్లో ఉండాల్సిందే

## లేదంటే కేటాయింపు రద్దు చేసి మరొకరికి ఇస్తాం

## నెలాఖరుకు 1.12 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి.. జూన్ నాటికి మరో లక్ష

## ఇందిరమ్మ ఇళ్ల కోసం టోల్‌ఫ్రీ నంబర్

## శాసనసభలో మంత్రి పొంగులేటి వెల్లడి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** డబుల్ బెడ్‌రూం ఇళ్లు పొందిన లబ్ధిదారులు.. ఆ ఇళ్లలో నివాసం ఉండాల్సిందేనని, లేదంటే ఆ ఇళ్లను మరొకరికి కేటాయిస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం డబుల్ బెడ్‌రూం ఇళ్లలో ఉండని 12 వేల మందిని గుర్తించి నోటీసులిచ్చామని, అయితే వారిలో 6వేల మంది మాత్రమే స్పందించారని తెలిపారు. వారికి ఇచ్చిన రెండు నెలల గడువు పూర్తయిందని, ఆయా ఇళ్లలో నివాసం ఉండటానికి మరో రెండు నెలల గడువిస్తున్నామని చెప్పారు. ఆ తర్వాత ఇళ్లలోకి రాకపోతే కేటాయింపులు రద్దుచేసి, ఆ నివాస సముదాయాలకు 5-10 కిలోమీటర్ల లోపు నివాసం ఉండేవారికి ఇళ్లు కేటాయిస్తామని ప్రకటించారు. బుధవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో 22 మంది సభ్యులు ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లపై అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేయడమే కాకుండా.. ఖాళీగా ఉన్న ఇళ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయిస్తామని ప్రకటించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని పాత రేట్లకు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకువస్తే వారికి నిధులు ఇస్తామని, లేదంటే ఇల్లు పొందిన లబ్ధిదారులే కట్టుకునేలా నిధులు మంజూరు చేస్తామని అన్నారు. రాష్టంలో ఇందిరమ్మ



ఇళ్ల కోసం టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తామని, దీనికి ఫోన్ చేసిన 24 గంటల్లోపు ఆ సమస్యను పరిష్కరిస్తామని ప్రకటించారు.

### పూర్తయిన ఇళ్లలో మౌలిక సదుపాయాల్లేవు..

గత ప్రభుత్వం హైదరాబాద్ ప్రాంతానికి కేటాయించిన లక్ష ఇళ్లలో 78,861 ఇళ్లు పూర్తయినా.. మౌలిక సదుపాయాలకు నోచుకోలేదని మంత్రి పొంగులేటి తెలిపారు. మరో 21,838 ఇళ్లు కేవలం పునాదులకే పరిమితమయ్యాయన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 26 కాలనీలు అసంపూర్తిగా ఉండిపోయాయని, తాము కొత్తగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఇళ్లు మంజూరు చేశామని వివరించారు. మౌలిక సదుపాయాల కోసం రూ.738 కోట్లు కేటాయించామన్నారు. ఇక 2023 ఎన్నికలకు ముందు నాటి ప్రభుత్వం 23,500 ఇళ్లను కేటాయించిందని, అయితే నగరంలో వృత్తి వ్యాపారాలు చేసుకునేవారు సమారు 20-30 కిలోమీటర్ల దూరంలోని ఆ ఇళ్లలోకి రాలేదన్నారు. దీంతో 12 వేలకు పైగా ఇళ్లు ఖాళీగా ఉండిపోయాయన్నారు. రెండు నెలల్లోగా వారు రాలేకపోతే ఆ ఇళ్లను అర్హులైన పేదలకు కేటాయిస్తామన్నారు. జర్నలిస్టుల కాలనీలకు కూడా మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో తొలి విడత 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేస్తూ ప్రత్యేకంగా చెంచులకు, ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు 12 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. వివిధ కాలనీల్లో లీజుకిచ్చిన షాపులకు అద్దెలు సక్రమంగా చెల్లించడం లేదని, పైగా కోర్టులకు వెళ్తున్నందున అద్దెలు వసూలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో సదరు షాపులను బహిరంగ వేలంలో విక్రయించి వచ్చిన డబ్బును ఆయా కాలనీ కమిటీ, ప్రభుత్వం పేరిట జమ చేసి వాటిపై వచ్చే వడ్డీతో విద్యుత్, లిఫ్ట్ తదితర అవసరాలకు ఖర్చు చేసేలా ప్రతిపాదించామని వివరించారు.

### కమిటీలకు సర్పంచులే అధ్యక్షులు..

ఇందిరమ్మ ఇళ్ల కమిటీలకు గ్రామాల్లో సర్పంచులు అధ్యక్షులుగా ఉంటారని పొంగులేటి తెలిపారు. వారి ఆధ్వర్యంలోని కమిటీ నిరుపేదలను ఎంపిక చేస్తే.. కలెక్టర్ పరిశీలన, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో కేటాయింపులు జరుగుతాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ కమిటీల్లో ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం కల్పించే ప్రతిపాదనను పరిశీలిస్తామన్నారు. రాష్ట్రంలో నెలాఖరు నాటికి 1.12 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తికానున్నాయని, జూన్ నాటికి మరో లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందని వెల్లడించారు. ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని మురికివాడల్లో ఇళ్ల నిర్మాణానికి ఇప్పటికే 14-15 స్థలాలను గుర్తించామని, దీనిపై పాలసీకి త్వరలో క్యాబినెట్ భేటీలో ఆమోదం తెలుపుతామని అన్నారు. ఇకపై ఇళ్ల కేటాయింపులను ఆ నివాస సముదాయాలకు 5-10 కిలోమీటర్ల లోపు నివాసం ఉండే వారికే చేస్తామని స్పష్టం చేశారు.

# శాసనసభలో సారా సమరం

**బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై దుమారం**

**ఇప్ప సారాకు ఇందిరమ్మ పేరొద్దు!**

**మండిపడ్డ మంత్రులు.. తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**ఇందిరను అవమానించారు: దుద్దిళ్ల**

**మహిళలందర్నీ కించపర్చినట్లే: సీతక్క**

**రికార్డు నుంచి రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యలు తొలగిస్తున్నట్లు ప్రకటించిన స్పీకర్**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఇప్ప పువ్వు సారా బ్రాండ్‌కు ఇందిరమ్మ పేరు పెట్టొద్దంటూ శాసనసభలో బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీనిపై మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సభలో గంట పాటు గందరగోళం నెలకొంది. బుధవారం శాసనసభలో బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలో.. ఇప్ప పువ్వు సారా అంశంపై తొలుత జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. ఆ తర్వాత బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి స్పందిస్తూ.. ఈ సారా పథకానికి మాత్రం ఇందిరమ్మ పేరు పెట్టొద్దంటూ వ్యాఖ్యానించారు. ఇప్ప సారా లేదా ఇప్ప టకీలా లేకుంటే మరో పేరు ఏదైనా ఉంటే పెట్టుకోవాలన్నారు. ఆయన వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, సీతక్క, వాకిటి శ్రీహరి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రికార్డుల నుంచి ఆ అభ్యంతకర పదాలను తొలగించాలని స్పీకర్‌ను కోరారు. ఇందిరాగాంధీని బీజేపీ ఎమ్మెల్యే అవమానించారని, ఇలా అడ్డగోలుగా మాట్లాడటం సరికాదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సీతక్క మాట్లాడుతూ.. మహిళలందర్నీ కించపరిచేలా బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలున్నాయన్నారు. ఇందిరపై బీజేపీకి ఇంకా అక్కసు ఎందుకుని మండిపడ్డారు. ఇందిరను అవమానించడమంటే మొత్తం మహిళా సమాజాన్ని అవమానపర్చడమేనని, ఇందిరను ఉక్కు మహిళ, దుర్గామాతగా వాజ్‌పేయీ అభివర్ణించిన విషయాన్ని పొన్నం గుర్తు చేశారు. ఈ క్రమంలోనే స్పీకర్ స్పందిస్తూ.. క్షమాపణ చెప్పి, ఆ పదాలను వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పాలని రాకేశ్‌రెడ్డికి సూచించారు. ఆ తర్వాత బీజేపీ ఎమ్మెల్యే తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చుకున్నారు. ఇందిరాగాంధీపై ఉన్న గౌరవంతోనే ఆ పేరు పెట్టొద్దని సూచించానన్నారు. సర్కారు ఆధ్వర్యంలోనే ఇప్ప సారా తయారీ కేంద్రం ఉండాలన్నారు. ప్రతీ పథకానికి సర్కారు ఇందిర పేరును పెడుతోందని, దయచేసి ఈ పథకానికి మాత్రం ఆమె పేరు పెట్టొద్దనే సూచించానన్నారు. అనంతరం రాకేశ్‌రెడ్డి వ్యాఖ్యలను రికార్డు నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

### 'ఇప్ప' ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేద్దాం: అనిరుధ్‌రెడ్డి

అంతకుముందు అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్ప పువ్వు ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు పరిచయం చేయాల్సిన అవసరముందని, ఇప్ప పువ్వు మద్యాన్ని విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా ఆదివాసీలకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఆయుర్వేదంలోనూ ఇప్ప పువ్వు ఔషధ గుణాల ప్రస్తావన ఉందని, మధుమేహం, అల్సర్లు, క్యాన్సర్ వంటి వాటికి ఔషధంగా ఉపయోగపడే ఇప్ప పువ్వును ఆర్థిక వనరుగా మలుచుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఇప్ప చెట్టు పువ్వుల్లో 70 శాతం సహజ చక్కెర ఉండడం వల్ల ఫర్మెంటేషన్‌కు అనుకూలమని, దీని నుంచి తయారు చేసే మద్యాన్ని ఓ బ్రాండ్‌గా తీర్చిదిద్దే అవకాశముందని వివరించారు. ఇప్ప స్పిరిట్, ఇప్ప వైన్, ఇప్ప బీర్, ఇప్ప పువ్వు టీతోపాటు ఐస్‌క్రీం, లడ్డు, చాక్లెట్లు వంటి ఉత్పత్తులను తయారీని పరిశ్రమగా గుర్తిస్తే ఆదివాసీలకు ఆర్థికంగా చేయూత అందే అవకాశముందన్నారు. ఇప్ప ఉత్పత్తులకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) హక్కులు పొందితే ఇతర ప్రాంతాల్లో ఇదే పేరుతో ఉత్పత్తులు తయారు చేయకుండా రక్షణ లభిస్తుందన్నారు. రాష్ట్రంలో 10 లక్షల ఇప్ప చెట్లున్నాయని.. ఒక్కో చెట్టు నుంచి 200 కిలోల పువ్వు వస్తుందన్నారు. ఒక్కో ఎకరాలో 50-60 మొక్కలు వేసుకోవచ్చని, రూ.3 లక్షల మేర ఆదాయం సమకూరుతుందని వివరించారు.

# అంతులేని అవమానాలు అందుకే రాజీనామా

**రాహుల్‌గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణలో కాంగ్రెస్ నడుస్తోంది**

**చంద్రబాబు, కేసీఆర్‌లపై పోరాటం చేశా**

**ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డిపై పోరాటం చేస్తా**

**కాంగ్రెస్‌కు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి రాజీనామా**

**జగిత్యాల :** "కాంగ్రెస్‌లో అవమానాలు భరించలేక పార్టీకి రాజీనామా చేశా. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణలో కాంగ్రెస్ నడుస్తోంది. గతంలో చంద్రబాబు, కేసీఆర్‌లపై పోరాటం చేశా. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డిపై పోరాటం చేస్తా. మండలిలో బీఆర్ఎస్‌ను ఒంటరిగా ఎదుర్కొన్నా. మంత్రి పదవికి అనర్హుడినా..? గతంలో టీపీసీసీ అధ్యక్షుడి రేసులో ఉన్నా. ఇప్పుడు నియోజకవర్గంలో హక్కుల కోసం అడుక్కోవాల్సి వస్తోంది" అని మాజీమంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో అనుచరులు, సన్నిహితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న సంతోషం కూడా లేకుండా చేశారన్నారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు రాజీనామా లేఖను పంపుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ కార్యకర్తల శ్రమతోనే రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి అవకాశం వచ్చిందన్నారు. తాను రేవంత్ రెడ్డి అడుగులకు మడుగులు ఒత్తే వాడిని కాదని చెప్పారు. బతుకు దెరువు కోసం వచ్చిన పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సలహాదారు పదవి ఇస్తారా అని ప్రశ్నించారు. అసలు ఎవరీ వేం నరేందర్ రెడ్డి..? సీనియర్ నేత చిన్నారెడ్డిని ఆత్మహత్య చేసుకునే స్థాయికి తీసుకెళ్లారన్నారు. నిజానికి తాను టీపీసీసీ చీఫ్ కావాల్సింది.. కానీ రేవంత్‌రెడ్డి కుటిల రాజకీయాలు చేసి సోనియా నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చక్రం తిప్పారని ఆరోపించారు. తన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురైనప్పుడు రేవంత్‌రెడ్డి కనీసం ఫోన్ చేసి పరామర్శించలేదని ఆవేదన చెందారు. తాను కాంగ్రెస్‌లో ఉండవద్దని రేవంత్‌రెడ్డి ఇదంతా చేస్తున్నారన్నారు. దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించి, ఆ తర్వాత ఎంపీగా పోటీ చేయిస్తే సరిపోయేదని, అలా కాకుండా పార్టీ ప్రతిష్టను దిగజార్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తనదని, అడ్డొస్తే తొక్కుతా అనే రీతిలో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ కార్యకర్తల హక్కులను రక్షిస్తారని అనుకుంటున్నానని ఆయన అన్నారు. జీవన్‌రెడ్డికి మద్దతుగా జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

### జీవన్ రెడ్డి మనసు మార్చుకోవాలి: మల్లు రవి

జీవన్ రెడ్డి మనసు మార్చుకోవాలని, పార్టీలోనే కొనసాగాలని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి కోరారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రిగా సుధీర్ఘ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ప్రజాపాలనకు సహకరిస్తూ ప్రభుత్వానికి అండగా ఉంటే బాగుంటుందని బుధవారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. జీవన్ రెడ్డి పార్టీని వీడడం అత్యంత బాధాకరమని తెలిపారు.

# దమ్ముంటే నువ్వే నాపై పోటీచేయాలి

**బీఆర్ఎస్‌తో పొత్తు వ్యాఖ్యలు.. రాకేశ్‌రెడ్డి వ్యక్తిగతం**

**జవాబులు చెప్పలేక సభలో ప్రశ్నలు రాకుండా ఎత్తుగడలు**

**మీడియాతో ఇష్టాగోష్ఠిలో బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఎవరో ఎందుకు? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే సిద్ధిపేటలో తనపై పోటీకి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు సూచించారు. సిద్ధిపేటలో హరీశ్‌రావుపై గెలిచిన వ్యక్తిని మంత్రిని చేస్తామన్న రేవంత్ వ్యాఖ్యలపై ఆయన ఈ విధంగా స్పందించారు. రేవంత్‌రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, సీఎం అయ్యేది కేసీఆరేనని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. నియోజకవర్గాల పునర్విభజనను స్వాగతిస్తున్నామని, అదే జరిగితే బీఆర్ఎస్‌కే ఎక్కువ లబ్ధి చేకూరుతుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లకు తమ మద్దతు ఉంటుందని, గతంలోనూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఏర్పాటు చేసిన 33బీసీ కార్పొరేషన్లకు రెండు బడ్జెట్లలో రూ.14,521కోట్లు కేటాయించారని, కానీ ఖర్చు చేసింది కేవలం రూ.305కోట్లేనని పేర్కొన్నారు. అత్యంత వెనుక బడిన బీసీ వర్గాలకు రూ.801కోట్లు కేటాయించగా... ఖర్చు చేసింది రూ.99 లక్షలని, అది కూడా జీతాలకు వెచ్చించారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక భర్తీ చేశామని చెప్పుకొంటున్న వాటిలో 50,785 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడం, పరీక్ష నిర్వహించడం, ఫలితాలు విడుదల చేయడం... బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేసిన పోస్టులు కేవలం 16,978మాత్రమేనని తెలిపారు. ఈ అంశాలపై తాము అడిగిన ప్రశ్నల ప్రస్తావన రాకుండా ఉండేందుకే ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రశ్నపై గంటన్నర పాటు సభను నడిపించారని ఆరోపించారు. ఇటీవల 10 నిమిషాలపాటు టీ బ్రేక్ అని చెప్పి.. సీఎం బయటకు వెళ్లారన్న కారణంతో మూడున్నర గంటల పాటు సభను బ్రేక్‌లోనే ఉంచారని ధ్వజమెత్తారు. మొన్న భట్టి విక్రమార్క ప్రసంగం ఇంకా సిద్ధం చేసుకోలేదంటూ గంటపాటు వాయిదా వేశారన్నారు. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటే తప్పేంటి? అంటూ బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల గురించి విలేకరులు ప్రస్తావించగా.. అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీలో హరీశ్ మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ నుంచైనా రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలుచేయాలని కోరారు. గత రెండేళ్లలో పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరుచేయలేదని, ఎకరాకు రూ.10 వేల చొప్పున బాధిత రైతులకు చెల్లించాలని కోరారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా జలాశయాల్లో చేప, రొయ్య పిల్లలను వదలడం లేదని, ప్రభుత్వం రూ.120 కోట్లు కేటాయిస్తే... మత్స్యకారులకు రూ.3వేల కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు.

## సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

**విద్యుత్ బాకాయిలు మాఫీ చేయండి**

**డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ వినతి**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఇబ్బందుల్లోకి నెట్టిన విద్యుత్తు సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులను కోరారు. ఈ మేరకు అసెంబ్లీలో వారిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్తు బకాయిలు, సర్‌చార్జీల భారాన్ని మాఫీ చేయాలని కోరారు. సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను డిప్యూటీ సీఎంకు కేటీఆర్ వివరించారు. గత ప్రభుత్వ హయాంలో 25 హెచ్.పీ. వరకు విద్యుత్తు సబ్సిడీని పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుందని, ప్రస్తుతం విద్యుత్తు అధికారులు విధిస్తున్న 'బ్యాక్ బిల్లింగ్' భారం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని వివరించారు. 2016 నుంచి 2024 వరకు ఉన్న కాలానికి సంబంధించి 127 చిన్న తరహా యూనిట్లపై అధికారులు రూ.19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారాన్ని మోపారని, అది సర్‌చార్జీలతో కలిపి ఇప్పుడు రూ.38 కోట్లకు చేరిందన్నారు. ఈ భారీ బకాయిలను చెల్లించలేక పలు యూనిట్లు మూతపడటంతో పాటు ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు.

# కవిత కొత్త పార్టీకి ముహూర్తం

**తెలంగాణ ప్రజా జాగృతి పేరుతో పార్టీ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ పేరును ఈ నెల 27న ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. శ్రీరామ నవమి రోజున (శుక్రవారం) ఉదయం 8 గంటలకు తన మెట్టినింటి నుంచే పార్టీ పేరును ప్రకటిస్తారని సమాచారం. 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో ఏర్పాటు చేయనున్న తన పార్టీకి సంబంధించి కీలక అంశాలతోపాటు పార్టీ ఆవిర్భావ కార్యక్రమం ఎప్పుడన్నదీ ఆమె వెల్లడించనున్నట్లు జాగృతి వర్గాలు తెలిపాయి. అలాగే ఆమె ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేసేది కూడా ఈ సందర్భంగా ప్రకటించే అవకాశం ఉందని రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మహిళలు, యువత, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుని పార్టీ ముందుకు వెళ్లే అవకాశం ఉందని జాగృతి శ్రేణులు భావిస్తున్నాయి. కాగా ఉద్యమకారులు, వివిధ వర్గాల మేధావులను సంప్రదించడంతోపాటు జాగృతి నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులను కలుపుకొని కొత్త పార్టీకి అనుగుణంగా కవిత పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తున్నారు. పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని ఏప్రిల్‌లో నిర్వహించాలని, అది ఎప్పుడన్నదీ శుక్రవారం ఆమె ప్రకటిస్తారని తెలిసింది. పార్టీ ఆవిర్భావం సందర్భంగా భారీ సంఖ్యలో జాగృతి శ్రేణులతో కీలక సమావేశం ఏర్పాటు చేయాలని ఆమె భావిస్తున్నారు.

# తల్లిని చంపి ఇంట్లోనే పూడ్చిన కూతురు

**పోలీసుల దర్యాప్తులో అంగీకిరించన నిందితురాలు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నగరంలో దారుణం చోటుచేసుకుంది. ప్రేమ వ్యవహారానికి అడ్డుపడిందని తల్లిని ప్రియుడి సాయంతో కుమార్తె చంపేసింది. ఈ ఘటన నగరంలోని జవహర్‌నగర్ పరిధి కౌకూర్ భరత్‌నగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 10 నెలల క్రితం అంజు అనే మహిళ అదృశ్యమైంది. దీనిపై జవహర్‌నగర్ పీఎస్‌లో పెద్దకుమార్తె ఫిర్యాదు చేసింది. కుటుంబసభ్యుల ఫోన్‌కాల్స్‌ను పోలీసులు విశ్లేషించడంతో పాటు స్థానికులను విచారించారు. ఈ క్రమంలో తల్లిని చంపినట్లు చిన్న కుమార్తె ఇషిక అంగీకరించింది. ప్రియుడు మౌంటీరాజ్‌తో కలిసి ఈ హత్య చేసినట్లు వెల్లడించింది. ప్రియుడితో సహజీవనంపై తల్లి మందలించడంతో ఆమెను చంపి ఇంట్లోనే పూడ్చిపెట్టినట్లు తెలిపింది. దీంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి

**సోలార్ పవర్ పై డిప్యూటీ సీఎం భట్టి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న ఆలోచనను ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో గృహ ఉపయోగ, వ్యవసాయ రంగానికి సంబంధించి 81 గ్రామాల్లో ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తి పక్రియను చేపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా 38,216 గ్రామాలు మరియు 16,078 వ్యవసాయ పంప్ సెట్ లకు సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. గృహ ఉపయోగ రూఫ్ టాప్ సోలార్ కింద పీఎం సూర్యగర్ ప్రభుత్వ బిజిలీ కింద 40, 349 గృహాల్లో టు కే సామర్థ్యం రూట్ ఆఫ్ సోలార్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు వ్యవసాయ సేవలు కింద పీఎం కుసుమ్ కాంపోనెంట్ సి కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా 16,708 వ్యవసాయ సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ

**వారికి ప్రత్యామ్నాయ కాలనీ నిర్మాణం**

**ఒక్కో కుటుంబానికి 15లక్షల పరిహారం**

**నగదు అందచేసిన డిప్యూటి సిఎం భట్టి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో నివసిస్తున్న గిరిజనుల పునరావాసానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల అభీష్టం మేరకే పునరావాసం చేపడుతున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన 417 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ కౌన్సిల్ హాల్‌లో 14 గిరిజన కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా 160 కుటుంబాలకు నగదు పరిహారం ఇవ్వగా, 257 కుటుంబాలకు ఇల్లు, 5 ఎకరాల భూమిని కేటాయిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బచారం వద్ద ఆధునిక సదుపాయాలతో పునరావాస కాలనీని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం మొత్తం రూ.62.55 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. పునరావాసం తర్వాత గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. గిరిజన పిల్లలకు ఆధునిక పాఠశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు కూడా కల్పించనున్నారు. దేశంలోనే అత్యధిక పరిహారాల్లో ఒకటిగా భావిస్తున్న రూ.15 లక్షల ప్యాకేజ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, ఈ పునరావాసం ద్వారా సుమారు 1501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరణకు అవకాశం లభించనుంది. పులులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు ఇది కీలకంగా మారనుంది. బచారం పునరావాస కాలనీని మోడల్ గ్రామంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# వందేమాతరంపై అనవసర ఆందోళన

**ఉత్తర్వుల్లో అలా చెప్పలేదు**
**పాడకపోతే చట్టపరమైన**
**చర్యలుంటాయని కూడా పేర్కొనలేదు**
**అనవసరంగా ఆందోళన చెందుతున్నారు**
**పిటిషన్‌ను విచారించలేం: సుప్రీంకోర్టు**
**దేశభక్తిపై బలవంతం చేయలేరన్న పిటిషనర్**
**జాతీయ గేయం విషయంలోనూ చేయలేరా?**
**పిటిషనర్‌ను ప్రశ్నించిన సీజేఐ**



**న్యూఢిల్లీ, మార్చి 25:** అధికారిక కార్యక్రమాలు, పాఠశాలల్లో జాతీయ గేయం వందేమాతరం ఆలపించాలంటూ కేంద్ర హోం శాఖ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. పాడడం తప్పనిసరేమీ కాదని పేర్కొంది. వందేమాతరం పాడకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్కడా పేర్కొనలేదన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం.పంచోలిల ధర్మాసనం.. ఈ పిటిషన్‌ను పరిణతి లేని/తొందరపాటు చర్యగా అభివర్ణించింది. కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులపై పిటిషనర్ మహమ్మద్ సయీద్ నూరి అనవసర ఆందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తోందని అతని తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డేతో జస్టిస్ బాగ్చి అన్నారు. ఈ వ్యాఖ్యలతో సీజేఐ కూడా ఏకీభవించారు. కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులు సలహా మాత్రమేనని పేర్కొన్నారు. "ఇది అనవసర అనుమానమే. వందేమాతరం పాడకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటే గనక మీరు కోర్టును ఆశ్రయించండి" అని జస్టిస్ సూర్యకాంత్ పిటిషనర్‌కు తెలిపారు. దేశభక్తిపై బలవంతం చేయలేరని హెగ్డే పేర్కొనగా.. "జాతీయ గీతం విషయంలో కూడా దాన్ని బలవంతం చేయలేరా?" అని సీజేఐ ప్రశ్నించారు. దేశభక్తిని బలవంతం చేయలేమని.. రాజ్యాంగం వ్యక్తిగత మనస్సాక్షిని కాపాడాలని హెగ్డే చెప్పారు. మన సంప్రదాయం సహనాన్ని బోధిస్తోందని అన్నారు. జస్టిస్ బాగ్చి స్పందిస్తూ.. ఈ అభిప్రాయంతో చాలా మంది విభేదిస్తారని చెప్పారు. ఆంక్షలు లేకుండా ఒక సలహా జారీ చేస్తే, దాన్ని అమలు చేయడానికి, దానికి అనుగుణంగా నడుచుకోవాలని బెదిరించడానికి అనేక మార్గాలు ఉన్నాయని హెగ్డే పేర్కొన్నారు. 'కేంద్ర ఉత్తర్వుల్లో శిక్షార్హమైన పరిణామాలు ఉంటాయని ఎక్కడా పేర్కొనలేదు. మీ అకాడమీ లేదా స్కూల్‌లో పాడాలని ఎవరూ ఆదేశించలేదు' అని సీజేఐ పిటిషనర్ న్యాయవాదితో అన్నారు. 'ఇది ఒక ప్రొటోకాల్ మాత్రమే. జాతీయ జెండాకు కూడా ప్రొటోకాల్ ఉంది. జెండాను ఎగురవేసినప్పుడు ఏం చేయాలనే అంశాలు అందులో ఉంటాయి' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. మరో అంశంపై కోర్టుకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. 'జాతీయ గేయాన్ని గౌరవించాలని కూడా మనం సలహా ఇవ్వాలా?' అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం రాజ్యాంగానికి, దాని ఆదర్శాలు, సంస్థలు, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. హెగ్డే స్పందిస్తూ.. అందులో వందేమాతరం ప్రస్తావన ఎక్కడా లేదన్నారు. జాతీయ గీతం విషయంలో దేశభక్తిని బలవంతం చేయలేమంటూ గతంలో ఇదే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. "జాతీయ గేయం పాడడం తప్పనిసరి అని ఉత్తర్వుల్లో ఉంటే గనక మీ వాదనలను అభినందిస్తాం. కానీ, అలాంటిదేమీ లేదు. శిక్షార్హమైన పరిణామాలు, ఆంక్షలు లేవు" అని సీజేఐ వ్యాఖ్యానించారు. కేంద్ర హోం శాఖ ఉత్తర్వులను ఆధారంగా చేసుకొని వివక్షాపూరితంగా వ్యవహరించినా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ నోటీసులు జారీ చేసినా న్యాయస్థానాన్ని ఆశ్రయించే స్వేచ్ఛ పిటిషనర్‌కు ఉంటుందని స్పష్టం చేశారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పిటిషన్‌ను విచారణకు స్వీకరించడానికి నిరాకరించింది.

# శాసనసభాపతికి తాఖీదులు

**పార్టీ మారారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలకు కూడా..**
**బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా జారీ**
**స్పీకర్ తీర్పును కొట్టేసి.. 9 మందిని అనర్హులుగా ప్రకటించాలని వాదన**
**పిటిషన్‌లో గూడెం మహిపాల్ రెడ్డిని మినహాయించిన బీఆర్ఎస్**

**హైదరాబాద్, మార్చి 25 :** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్లపై వివరణ ఇవ్వాలంటూ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాగే, పార్టీ మారారంటూ బీఆర్ఎస్ ఆరోపిస్తున్న తొమ్మిది మంది ఎమ్మెల్యేలకు కూడా నోటీసులిచ్చింది. బీఆర్ఎస్ టికెట్‌పై ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని, ఆ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదంటూ ఇటీవల స్పీకర్ ఇచ్చిన తీర్పును కొట్టేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పోచారం శ్రీనివాసరెడ్డి, టీ ప్రకాశ్‌గౌడ్, కాలే యాదయ్య, తెల్లం వెంకట్‌రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అరికెపూడి గాంధీకి వ్యతిరేకంగా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్‌కుమార్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లు గురువారం విచారణకు రానున్నాయి. మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్.., పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మాత్రం వదిలేయడం గమనార్హం. కాగా, బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన ఏడు పిటిషన్లపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు, న్యాయవాది సంతోష్‌కుమార్ వాదనలు వినిపించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడం ప్రపంచమంతా చూసిందన్నారు. అన్ని రకాల ప్రసార మాధ్యమాల్లో అందుకు సంబంధించిన వార్తలు వచ్చాయని చెప్పారు. పార్టీ మారిన తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో ఆ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా, కాంగ్రెస్కు అనుకూలంగా ప్రచారం చేశారని వివరించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ బీఫారంపై సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేశారన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డికి ప్రభుత్వ సలహాదారుగా క్యాబినెట్ ర్యాంకు ఇచ్చారని చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశంలో బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించిందని, సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాతే స్పీకర్ విచారణ పూర్తి చేశారని వెల్లడించారు. స్పీకర్ ఇచ్చిన తీర్పులకు సంబంధించిన కాపీలను కూడా తమకు ఇవ్వట్లేదని తెలిపారు. అలాగే, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం వహించిన ఒక సీనియర్ న్యాయవాదిని స్పీకర్ తన సలహాదారుగా పెట్టుకున్నారన్నారు. ఆయన సలహా మేరకే స్పీకర్ వివక్షతో కూడిన తీర్పు ఇచ్చారని ఆరోపించారు. స్పీకర్ తీర్పు న్యాయసమీక్షకు నిలువజాలదని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. వివరణ ఇవ్వాలని స్పీకర్‌కు, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు వ్యక్తిగత నోటీసులు అందజేయడానికి పిటిషనర్లకు అనుమతినిచ్చింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. దానంనాగేందర్‌కు వ్యతిరేకంగా ఇప్పటికే బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌తో కలిపి అన్ని పిటిషన్లను విచారిస్తామని ధర్మాసనం తెలిపింది.

# నిరంతరాయంగా క్షిపణి పేలుళ్లు

**దద్దరిల్లిన ఇరాన్, ఇజ్రాయెల్!**
**ఇరాన్‌లోని బుషెహర్ అణుప్లాంటుపై దాడి**
**టెహ్రాన్‌లో నిరంతరాయంగా పేలుళ్లు**
**భారీగా ప్రతిదాడులకు దిగిన ఇరాన్**



**వాషింగ్టన్/దుబాయ్/న్యూఢిల్లీ, మార్చి 25:** దాడులకు కొన్ని రోజులు విరామం ఇస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన మరుసటి రోజే ఇరాన్, ఇజ్రాయెల్ పేలుళ్లతో దద్దరిల్లాయి. పరస్పరం దాడులను మరింత ఉధృతం చేశాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తోపాటు ఇతర ప్రాంతాలపై ఇప్పటివరకు ఏకంగా 15 వేల బాంబులు వేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌లోని టెల్‌అవీవ్ ఇతర నగరాలపై ఇరాన్ క్లస్టర్ వార్‌హెడ్ ఉన్న క్షిపణులతో విరుచుకుపడింది. అదే సమయంలో పశ్చిమాసియాలోని లక్ష్యాలపైనా దాడులు చేసింది. కువైట్ విమానాశ్రయంలో ఇంధన ట్యాంకులు పేలిపోయి భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. మరోవైపు అమెరికా 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన వెయ్యి మంది సైనికులను పశ్చిమాసియాకు తరలిస్తున్నట్టు అమెరికా రక్షణశాఖ అధికారులను ఉటంకిస్తూ రాయిటర్స్ కథనం ప్రచురించింది. ఇరాన్‌తో కాల్పుల విరమణపై చర్చలు జరుగుతున్న క్రమంలో బలగాల తరలింపు చర్చనీయాంశంగా మారింది.

**కువైట్ విమానాశ్రయంలో అలజడి**

కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇరాన్ డ్రోన్ల దాడితో భారీ పేలుళ్లు జరిగాయి. ఇంధన ట్యాంకులు అంటుకుని భారీగా అగ్నికీలకలు చెలరేగాయి. దట్టమైన నల్లటి పొగలతో ఆ ప్రాంతం నిండిపోయింది. విమానాశ్రయం పరిధిలో నాలుగు చోట్ల మంటలు అంటుకున్నాయని.. వాటిని ఆర్పేందుకు చర్యలు చేపట్టామని కువైట్ నేషనల్ గార్డ్ ప్రతినిధి మొహమ్మద్ అల్ ఘరీబ్ వెల్లడించారు. ఇరాన్ దాడులలో ఇప్పటివరకు ఇలాంటి 82 ఘటనలు జరిగాయని తెలిపారు. కాగా, ఈ దాడిని కువైట్ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇరాన్ క్షిపణి దాడిలో ఇజ్రాయెల్‌లోని నెతన్యా పట్టణంలో విద్యుత్ వ్యవస్థలు ధ్వంసమై అంధకారంలో మునిగిపోయింది. ఇలాత్ నగరంలో పేలుళ్లు వినిపించాయి. మంగళవారం ఇరాన్ చేసిన దాడుల్లో 204 మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ తెలిపింది. బుధవారం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఆయుధాల ఫ్యాక్టరీని, యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ మిస్సైల్ లాంచర్‌ను, పలు మిలిటరీ స్థావరాలను ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. మొత్తం ఇరాన్‌పై ఇప్పటివరకు 15 వేల బాంబులు వేసినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ ప్రకటించారు. ఇక ముందూ దాడులు కొనసాగించనున్నట్టు తెలిపారు. టెహ్రాన్‌లో సహాయక చర్యల్లో ఉన్న బృందంపై ఇజ్రాయెల్ బాంబుదాడి చేసిందని ఇరాన్‌కు చెందిన టాస్నిమ్ వార్తా సంస్థ తెలిపింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఉధృతంగా కొనసాగాయి. తమ దేశంలో బుధవారం 22 మరణించారని, దానితో మృతుల సంఖ్య 1,094 మందికి పెరిగిందని.. 3,119 మంది గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. బుధవారం ఒక క్షిపణి, 30 డ్రోన్లను అడ్డుకున్నట్టు సౌదీ అరేబియా తెలిపింది.

**బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై మరోదాడి!**

ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై మరోసారి దాడి జరిగింది. మంగళవారం రాత్రి ప్లాంటులోని ప్రధాన అణు రియాక్టర్‌కు అతి సమీపంలో దాడి జరిగిందని.. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి అని ఇరాన్ ప్రకటించింది. ఈ వివరాలను అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ)కు అందజేసింది. దీనిపై సమీక్షించిన ఐఏఈఏ.. బుషెహర్ ప్లాంటుపై దాడి జరిగిందని నిర్ధారించింది. అయితే ప్లాంటుకు ప్రమాదమేమీ లేదని, అణుధార్మికత లీక్ కావడం లేదని ప్రకటించింది.

**అమెరికా ఎఫ్/ఏ-18ను కూల్చేశాం: ఐఆర్‌జీసీ**

అమెరికాకు చెందిన ఎఫ్/ఏ-18 ఫైటర్‌ను కూల్చేశామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) బుధవారం ప్రకటించింది. దాడిలో దెబ్బతిన్న విమానం సముద్రంలో కూలిపోయినట్టు పేర్కొంది. ఇరాన్ దేశీయ రక్షణ వ్యవస్థలతో విజయవంతంగా కూల్చిన నాలుగో శత్రు యుద్ధ విమానం ఇదని తెలిపింది. ఈ మేరకు ఇరాన్ అధికారిక టీవీ చానల్ ప్రెస్ టీవీ ఒక వీడియోను విడుదల చేసింది. దూసుకెళుతున్న ఫైటర్ విమానాన్ని ఇంటర్‌సెప్టర్ క్షిపణి ఢీకొన్న దృశ్యాలు అందులో ఉన్నాయి.

**పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకున్న 2,000 నౌకలు**

హోర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 2 వేల వాణిజ్య నౌకలు చిక్కుకుపోయాయని, వాటిలో 20 వేల మందికిపైగా సిబ్బంది ఉన్నారని అంతర్జాతీయ జలరవాణా సంస్థ (ఐఎంఓ) బుధవారం ప్రకటించింది. సుమారు నెల రోజులుగా నౌకల్లోనే ఉన్న సిబ్బంది తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఐఎంఓ సెక్రెటరీ జనరల్ ఆర్సెనియో డొమిన్‌గ్వెజ్ పేర్కొన్నారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల్లో ఆ ప్రాంతంలోని నౌకల రక్షణకు ఎలాంటి భరోసా లేకుండా పోయిందని చెప్పారు.

**అబ్రహం లింకన్ యుద్ధనౌకపైకి క్షిపణులు**

అమెరికా విమాన వాహక యుద్ధ నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేసింది. ఆ క్షిపణులు నౌకకు తగిలి నష్టం కలిగించాయని పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక టీవీ చానల్ ప్రెస్ టీవీ కథనం ప్రసారం చేసింది. అబ్రహం లింకన్ నౌక తమ నిఘా పరిధిలోకి వచ్చిందని, అది ఇరాన్ ప్రాదేశిక జలాలకు సమీపంగా వస్తే దాడి చేస్తామని ఇరాన్ నేవీ కమాండర్ షహ్రామ్ ఇరానీ అంతకుముందే హెచ్చరించడం గమనార్హం. అయితే ఇరాన్ క్షిపణుల ప్రయోగం గురించిగానీ, లింకన్ నౌకకు ఏదైనా నష్టం జరిగిందా అనే అంశంపైగానీ అమెరికా నుంచి ఎటువంటి ప్రకటనా వెలువడలేదు.

## ఇరాన్‌తో సంప్రదింపులు

**ఇరాన్‌లో సరైన వ్యక్తులతోనే సంప్రదింపులు: డొనాల్డ్ ట్రంప్**

వాషింగ్టన్, మార్చి 25: ఇరాన్‌పై యుద్ధంలో తాము గెలిచేశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ ఒప్పందం కోసం ప్రయత్నిస్తోందని, తాము ఎప్పటికీ అణ్వస్త్రాలను సమకూర్చుకోబోమని హామీ ఇచ్చిందని చెప్పారు. అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రెటరీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా ట్రంప్ మాట్లాడారు. "ఇరాన్ వద్ద నౌకాదళం లేదు. వాయుసేన లేదు. కమ్యూనికేషన్ వ్యవస్థలు లేవు. వారి వద్ద ఉన్న ప్రతీదీ పోయింది. మా విమానాలు టెహ్రాన్ మీద స్వేచ్ఛగా ఎగురుతున్నాయి. వారు పూర్తిగా ఓడిపోయారు. మేం గెలిచేశాం" అని పేర్కొన్నారు. గెలిచినప్పుడు చర్చలు ఎందుకు జరుపుతున్నారని మీడియా ప్రశ్నించగా... ఇరాన్ ఒక పెద్ద బహుమతిని ఇచ్చిందని, అది చాలా డబ్బుతో కూడుకున్నదని చెప్పారు. అది గ్యాస్, చమురుకు, హోర్ముజ్ జలసంధికి సంబంధించినదని పేర్కొన్నారు. దీనిని బట్టి తాము ఇరాన్‌లో సరైన వ్యక్తులతోనే సంప్రదింపులు జరుపుతున్నామనే సంకేతాలు అందాయని ఆయన వివరించారు.

# పాక్ లాగా భారత్ దళారీ దేశం కాదు

**అఖిలపక్షంలో విదేశాంగ మంత్రి జైశంకర్**

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్‌ను 'దళారీ' దేశంగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అభివర్ణించారు. పాకిస్థాన్‌లాగా భారతదేశం ఎప్పుడూ మధ్యవర్తిత్వం నెరపే దేశం, దళారీ దేశం కాదని అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలపై కేంద్రం నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికేలా వాషింగ్టన్-టెహ్రాన్‌తో మధ్యవర్తిత్వం వహించేందుకు పాక్ ముందుకు రావడంపై అఖిలపక్ష సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్టు చెబుతున్నారు. దీనిపై జైశంకర్ స్పందిస్తూ, పాకిస్థాన్ దళారీ దేశమని అన్నారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో భారత్ దళారీ దేశంగా వ్యవహరించదని చెప్పారు. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారానికి చేరుకోవడంతో మధ్యవర్తిత్వం వహించడానికి పాక్ ఉత్సాహం కనబరుస్తోంది. చర్చలకు ఆతిథ్యం ఇచ్చేందుకు తాము సిద్ధమని పాక్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్ ఎందుకు మౌనంగా ఉందని విపక్షాలు ప్రశ్నించినప్పుడు, భారత్‌కు ప్రత్యేక గౌరవం ఉందని, ఎన్నడూ దళారీ దేశంగా వ్యవహరించదని జైశంకర్ వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఖాళీ చేయండి

**అక్బర్ రోడ్డు కార్యాలయం ఖాళీకి నోటీసులు**




**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి అధికారులు నోటీసు అందించారు. ల్యుటియన్స్ జోన్ ఖాళీ చేయాలని అక్బర్ రోడ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి ఎగ్జిట్ నోటీసు ఇచ్చారు. అలాగే 5వ నెంబర్ రైసినా రోడ్‌లోని యూత్ కాంగ్రెస్ ఆఫీస్‌ని కూడా ఖాళీ చేయాలని ఆదేశించారు. మార్చి 28లోపు రెండు ప్రాంగణాలను ఖాళీ చేయాలని డెడ్‌లైన్ విధించారు అధికారులు. 1978 నుంచి అంటే దాదాపు 48 ఏళ్ల నుంచి అక్బర్ రోడ్‌లోని ప్రధాన కార్యాలయం కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను కాంగ్రెస్ నిర్వహిస్తోంది. అయితే, బలవంతపు తొలగింపును అడ్డుకునేందుకు న్యాయపరమైన మార్గాలను పరిశీంచి కోర్టును ఆశ్రయించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మరోవైపు, గతేడాది కోట్లా మార్గ్‌లో తమ కొత్త ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. అయినప్పటికీ అక్బర్ రోడ్ ప్రాంగణాన్ని ఇంకా ఖాళీ చేయలేదు. పార్టీ కార్యకలాపాలు అక్కడే కొనసాగుతున్నాయి. అక్బర్ రోడ్ కార్యాలయంతో తమకు ఎంతో భావోద్వేగ బంధం ఉందని పలువురు పార్టీ సీనియర్లు చెబుతున్నారు. ఈ భవనానికి చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఒకప్పుడు బ్రిటిష్ పాలనలో వైస్రాయ్ లార్డ్ లిన్లిత్‌గో కార్యనిర్వాహక మండలి సభ్యుడైన సర్ రెజినాల్డ్ మాక్స్‌వెల్ ఇక్కడే నివసించారు. 1960ల ప్రారంభంలో భారతదేశంలో మయన్మార్ రాయబారి అయిన డా.ఖిన్ కీ నివాసంగా ఉండేది. ఆ తర్వాత నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న డా.ఖిన్ కీ కుమార్తె ఆంగ్ సాన్ సూకీ చాలా సంవత్సరాలు అక్కడే నివాసం ఉన్నారు. 1977 ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చెందింది. దీంతో పార్టీ చీలిపోయే పలిస్థితులు వచ్చాయి. ఇందిరాగాంధీ వర్గానికి పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఓ భవనం కావాల్సి వచ్చింది. ఇందిరా గాంధీకి విధేయుడైన అప్పటి రాజ్యసభ ఎంపీ జి.వెంకటస్వామి అక్బర్ రోడ్‌లోని తన బంగ్లాను ఇచ్చారు. ఇక, అప్పటి నుంచి కాంగ్రెస్ తరఫున ప్రధానమంత్రులైన రాజీవ్ గాంధీ, పి.వి.నరసింహారావు, మన్మోహన్ సింగ్ సహా అందరూ దీన్ని ప్రధాన కార్యాలయంగా కొనసాగించారు.

# పారదర్శకంగా పోలీస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం పాత సామగ్రి వేలం

## నల్లగొండ జిల్లా ఎస్.పి శరత్ చం ద్ర పవార్



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండ జిల్లా పోలీస్ కార్యాలయం లోని మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగా నికి చెందిన ఉపయోగించకుండా కాలం చెల్లిన పాత టైర్లు, బ్యాటరీ లు, ఆయిల్ డ్రమ్స్, ఇనుప విడి భాగాలు మరియు ఇతర సామగ్రిపై బహిరంగ వేలం ప్రక్రియను టెండర్ దారుల సమక్షంలో పూర్తి పారదర్శ కంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. నల్లగొండ జిల్లా ఎస్పీ నియమిం చిన కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం జిల్లా పోలీస్ కార్యాల యం ప్రాంగణంలో వేలం ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ వేలం కార్యక్రమం పూర్తిగా నిబంధనలు, విధివిధానాలు పాటిస్తూ పారదర్శ కంగా నిర్వహించబడినట్లు ఆయ న వెల్లడించారు. పోలీస్ శాఖకు సంబంధించిన పాత సామాగ్రి తో పాటు ఉ పయోగించరాని సామగ్రి ని సరైన విధంగా నిర్వాహణ చేయడం, ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడం మరియు శాఖలో శుభ్రత, సమర్థ నిర్వహణను కొనసాగించడం లక్ష్యంగా ఈ వేలం కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎస్.పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి రమేష్, ఎస్.బి డి.ఎస్.పి మల్లారెడ్డి, ఏ. ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, డి.సి.ఆర్.బి సీఐ శ్రీను మోటర్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సూరప్ప నాయుడు, వెల్ఫేర్ ఆర్.ఐ సంతోష్, మరియు ఇతర అధికారులు సమక్షంలో విజయ వంతంగా పూర్తి చేయడం జరిగిం దన్నారు.

# నల్గొండ జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పిజి గ్యాస్‌లకు ఎలాంటి కొరత లేదు

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విజ్ఞప్తి

**ప్రజా దీవెన నల్లగొండ టౌన్:** జిల్లాలో ఎల్పిజి గ్యాస్, పెట్రోలు, డీజిల్ కు ఎలాంటి కొరతలేదని ,అందువల్ల జిల్లా ప్రజలు ఆందోళనతో అధిక మొత్తంలో పెట్రోల్ ,డీజిల్ గ్యాస్ కొనుగోలు చేయవద్దని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పెట్రోల్ బంకుల వద్ద పెట్రోలు, డీజిల్ కొరత ఉందని, అంతేకాకుండా ఎల్పిజి కొరత ఉందంటూ సోషియల్ మీడియాలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ఎల్ పి జి, పెట్రోల్ ,డీజిల్ సరఫరాపై బుధవారం అయన పౌరసరఫరాల అధికారులు, పెట్రోల్, డీజిల్ ,ఎల్ పి జి సరఫరా దారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లాలో సరిపడినంత పెట్రోల్, డీజిల్ తో పాటు,ఎల్ పి జి గ్యాస్ నిలువలు ఉన్నాయని, అయితే వినియోగదారులు వదంతులను నమ్మి ఆందోళనతో ఎక్కువ మొత్తం కొనుగోలు చేస్తున్నారని అలా చేయవద్దని ఆయన కోరారు. సరిపోయినంత పెట్రోల్,డీజిల్,ఎల్ పి జి నిలువలు ఉన్నందున పెట్రోల్ , డీజిల్ బంకులు ,ఎల్పిజి సరఫరా గోడౌన్ ల వద్ద ఎలాంటి నో స్టాక్ బోర్డులు పెట్టకూడదని చెప్పారు. ఎల్పిజి గ్యాస్, పెట్రోల్, డీజిల్ సక్రమ సరఫరాకై పోలీసులతో పాటు, గ్రామ పాలనా అధికారులు, కారోబార్లతో పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో పెట్రోల్,డీజిల్ ,గ్యాస్ సరఫరాదారులకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఎల్పిజి సిలిండర్ల సరఫరాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, ఎల్పిజి స్టాక్ నియంత్రణలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే పెట్రోలు, డీజిల్ కు కూడా ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయమై జిల్లాలోని ఇంధన సరఫరాదారులు వారి డీలర్లకు కూడా అవగాహన కలిగించాలని, రానున్న మూడు, నాలుగు రోజులు అతి ముఖ్యమని ,ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో ఎల్పిజి, పెట్రోల్, డీజిల్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ పెట్రోల్, డీజిల్, ఎల్పిజి సక్రమ సరఫరాకు తీసుకోవాల్సిన జాగ్ర త్తలను వివరించారు. ఆర్డీవోలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, పౌర సరఫరాల అధికారులు మాట్లా డారు.

# నల్లగొండలో భారీఎత్తున ఫ్లాగ్ మార్చ్






**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్గొండలో లా అండ్ ఆర్డర్‌కు కొత్త పుంతలు తొక్కుతోంది. నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదే శాల తో వన్ టౌన్ పోలీసులు పూర్తి యాక్షన్ మోడ్‌లోకి వెళ్లారు. నల్ల గొండ వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రా జశేఖర్ రెడ్డి నేతృత్వంలో భారీ ఫ్లా గ్ మార్చ్ నిర్వహించి నగరానికి స్ట్రాంగ్ సిగ్నల్ ఇచ్చారు. బహ దూర్ ఖాన్ గూడ, మాన్యం చల్క, మా న్యం బావి ప్రాంతాల్లో కట్టుదిట్టమై న బందోబస్తు అమలు చేస్తున్నా రు. ఎస్ఐలు, స్పెషల్ టీమ్‌తో కలి సి ప్రతి గల్లీని స్కాన్ చేస్తూ అనుమానితులపై స్పాట్‌లోనే విచారణ చేపడుతున్నారు.

### పోకిరీలకు క్లియర్ వార్నిం గ్....

చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తు న్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో లో అల్లరి అంటే జైలు దారే అంటూ హింట్ ఇస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రత్యేక ఆపరేషన్‌తో అసామాజిక కార్యకలాపాలపై జీరో టాలరెన్స్. కేసులు నమోదు చేసేందుకు సిద్ధ మయ్యారు. అదే సమయంలో గాంజా, డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం లో ఎ వరికీ ఉపేక్ష లేదని, జైలు తో పాటు భారీ జరిమానా తప్పదని సూచిస్తు న్నారు. విజిబుల్ పోలీసింగ్ ఎఫెక్ట్ తో రౌడీషీటర్లలో భయం మొదలైం దని, ప్రత్యేక నిఘా కొనసాగుతోం దని సీఐ రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. "మీ భద్రత మా బాధ్యత" అనుమానాస్పద కద లికలు కనిపిస్తే వెంటనే సమాచా రం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదం డ్రు లపై కఠిన చర్యలు తప్పవని, పి ల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచు కు ని జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్ పై అవగాహన కల్పించాలని సూ చించారు.



# లక్ష్మీపల్లి పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ప్రజా దీవెన దేవరకద్ర:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రభుత్వ పాఠశాలలో బీసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ బీసం గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను బీసం ఫౌండేషన్ అధినేత బీసం రమాదేవి బుధ వారం ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు లయన్ అశ్విని చంద్ర శేఖర్ చేసిన అభ్యర్థన మేరకు లక్ష్మీ పల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన 500 లీటర్ల సామర్థ్యం కలిగిన మినరల్ వాటర్ ప్లాంట్ ను యం ఈ ఓ బలరామ్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం కె.నాగేంద్రమ్మ, సర్పంచ్ లక్ష్మీ ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆత్మకూరి కవిత నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి బీసం ఫౌండేషన్ అధినేత బీసం రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించాలనే సంకల్పంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే వాటర్ ప్లాంట్ ను వినియోగించుకొని సురక్షితమైన నీటిని త్రాగాలని కోరారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. లక్ష్మీ పల్లి ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి మరింతగా తోడ్పాటు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఎంఈఓ బలరాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందు కు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నతికి ప్రభుత్వం చేస్తున్న కృషితో పాటు దాతలు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు.

స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం కె. నాగేంద్రమ్మ మాట్లాడుతూ బీసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఫౌండేషన్ సేవలను మరింతగా విస్తరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ పెద్దమోని లక్ష్మీ అంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి విద్యార్థుల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా చేస్తుందని అన్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. పాఠశాల విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ఉపసర్పంచ్ కవిత నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. దాతల సేవలను విద్యార్థులు వినియోగించు కోవాలని కోరారు.

## బీసం ఫౌండేషన్ సేవలు భేష్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బీసం ఫౌండేషన్ అందిస్తున్న సేవ లు ప్రశంసనీయమని పాఠశాల ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు లయన్ అశ్విని చంద్ర శేఖర్ అన్నారు. లక్ష్మీ పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరును అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారం భించడం సంతోషదాయ కమన్నారు. ఈ మేరకు ఆయన బీసం ఫౌండేషన్ అధినేతలైన బీసం రమాదేవి, బీసం హరీష్ రెడ్డి, పూర్ణిమ, సత్యధీర్ రెడ్డి, కార్తిక్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వాటర్ ప్లాంట్ దాత బీసం రమాదేవిని శాలువ , పూల మాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్ యం లు కేకే శ్రీనివాస్, ఎస్. కల్పన, బీసం ఫౌండేషన్ డైరెక్టర్ నారాయణ రెడ్డి, విద్యాభిమానులు గీత,మాజీ సర్పంచ్ రాందేవ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నాగేష్, గ్రామ పెద్దలు పెద్ద మోని ఆంజనేయులు, రాం రెడ్డి, ఎ. నాగేశ్వర్ రెడ్డి,బోయ రాములు, రాజు, భాస్కర్ రెడ్డి,తపస్ మండల అధ్యక్షులు తూడి నాగేశ్వర్ రెడ్డి, పి ఆర్ టి యు టి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్,విజయ లక్ష్మీ, సుజాత, మురళీధర్, శ్రీనివాస్, శంకర్, మదన్, నాగేశ్వర్ రెడ్డి, శ్రీకాం త్,విద్యా వాలంటర్ కొండన్న, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# కర్నూలులో ఘోర రోడ్డు ప్రమాదం

## ప్రమాదంలో ఒకరు..సహాయక చర్యల వద్ద ఇద్దరు మృతి

కర్నూలు : కర్నూలులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. తొలుత ఘటన జరిగిన ప్రదేశంలో ఒకరు మృతి చెందగా.. అక్కడ సహాయక చర్యలు కొనసాగుతుండగా జరిగిన మరో ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు. నగరంలోని కృష్ణానగర్ వద్ద జాతీయ రహదారి వంతెనపై మంగళవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. తొలుత బైక్‌ను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న కుమ్మరి శేఖర్ మృతి చెందారు. ఈ క్రమంలో అక్కడ సహాయక చర్యలు కొనసాగిస్తున్న వారిని మరో లారీ ఢీకొట్టింది. దీంతో శరీన్‌నగర్‌కు చెందిన బండారి కన్నాతో పాటు మరో యువకుడు మృతి చెందారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనాలు సైతం దెబ్బతిన్నాయి. గాయాలపాలైన వారిని నగరంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నిధుల దుర్వినియోగం కేసులో నిందితులకు 6 నెలల జైలు శిక్ష



**ప్రజా దీవెన నల్లగొండ టౌన్:** నల్లగొండ పట్టణంలోని నయిూబ్రా హ్మణ సేవ సంఘం రిజిస్టర్ నం. 500/82 కు చెందిన విద్యార్థి వస తి గృహానికి సంబంధించిన నిధు లను దుర్వినియోగం చేసిన కేసు లో నల్లగొండ ప్రిన్సిపల్ జ్యుడీషి యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (శ్రీమతి. జీఖీజవీ) కోర్టు న్యాయమూర్తి నిం దితులకు శిక్ష విధించినట్లు జిల్లా ఎ స్పి తెలిపారు. ఈ కేసు నల్లగొం డ-1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.115/2016, సీసీ నం.24/2 017 కింద నమోదు చేయబడిం దని, నయిూబ్రాహ్మణ సేవ సంఘం విద్యార్థి వసతి గృహానికి చెందిన రూ.7లక్షల 35వేల మొత్తాన్ని సం బంధిత రికార్డులను దుర్వినియో గం చేస్తూ వేరొక సంఘం యొక్క బ్యాంకు ఖాతాకు బదిలీ చేసినట్లు విచారణలో నిర్ధారణ అయ్యింద న్నారు. ఈ కేసులో నిందితులైన సికిలంబట్ల యాదగిరి, కంది మట్టపల్లి, కనుగుల అంజయ్య, నాంపల్లి శ్రీనివాస్,గజవెల్లి స త్యం,యెలుగుబెల్లి కృష్ణమూ ర్తి, ఇ టికాల శ్రీనివాస్ అనే ఏడుగురు నిందితులను కోర్టు దోషులుగా తే ల్చి భారతీయ శిక్షాస్మృతి (ఖూజ) సెక్షన్ 420 కింద 6 నెలల సాధార ణ కారాగార శిక్ష విధించడంతో పా టు ప్రతి ఒక్కరికి రూ.500 చొప్పు న జరిమానా విధించిందన్నారు. జరిమానా చెల్లించని పక్షంలో అద నంగా 15 రోజుల సాధారణ కారా గార శిక్ష అనుభవించవలసి ఉం టుందని కోర్టు తీర్పు ఇచ్చింద న్నారు. అలాగే ఖూజ సెక్షన్ 417 కింద ప్రతి నిందితునికి వెయ్యి రూపాయల జరిమానా విధించగా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ కారాగార శిక్ష అనుభవించవలసి ఉ ంటుందని చెప్పారు. ఈ విధంగా మొత్తం గా నిందితులకు 6 నెలల జైలు శిక్షతో పాటు మొత్తం రూ.10,500 జరి మానా విధించబడిందన్నారు.

ఈ కేసును నిందితులకు శిక్ష పడే విదంగా కృషి చేసిన నల అప్పటి దర్యాప్తు అధికారి బి. యాదవేం దర్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్, ప్రాసిక్యూ షన్ తరపున ఖూూ కృష్ణయ్య, డిఎ స్పీ శివరాంరెడ్డి, ప్రస్తుత 1 టౌన్ సీ ఐ రాజశేఖర్ రెడ్డి, సీడిఓ రామకృ ష్ణ లను జిల్లా ఎస్పి అభినందిశీచా రు.

## నిందితులకు శిక్ష పట్ల సంఘం నేతల హర్షం

నల్లగొండ పట్టణంలోని నాయిూబ్రా హ్మణ సేవ సంఘం రిజిస్టర్ నం.5 00/82 కు చెందిన విద్యార్థి వసతి గృహానికి సంబంధించిన నిధులను దుర్వినియోగం చేసిన కేసులో నల్ల గొండ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయ మూర్తి నిందితులకు శిక్ష విధించ డం పట్ల నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నేలపట్ల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ నాయి బ్రా హ్మణ సంఘం నిధులు ఏడు లక్షల 35 వేల రూపాయలు దుర్వినియో గం చేశారని వారిపై చర్య తీసుకో వాలని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ జరపగా నాయిూబ్రాహ్మణ సేవ సం ఘం విద్యార్థి వసతి గృహానికి చెం దిన రూ.7,35,000/- మొత్తాన్ని సంబంధిత రికార్డులను దుర్వి నియోగం చేస్తూ వేరొక సంఘం యొ క్క బ్యాంకు ఖాతాకు బదిలీ చేసిన ట్లు విచారణలో నిర్ధారణ అయింద ని తెలిపారు. ఈ కేసులో నిందితు లుగా ఉన్న సికిలంబట్ల యాదగి రి,.కంది మట్టపల్లి,కనుగుల అం జయ్య,నాంపల్లి శ్రీనివాస్,.గజవెల్లి సత్యం,యెలుగుబెల్లి కృష్ణమూర్తి ఎటికల శ్రీనివాస్ అనే ఏడుగురు నిందితులను కోర్టు దోషులుగా తే ల్చి, భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 420 కింద 6 నెలల సాధారణ కా రాగార శిక్ష విధించడంతో పాటు ప్ర తి ఒక్కరికి రూ.500/- జరిమానా విధించినట్లు తెలిపారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందని అలాగే ఐపిసి సెక్షన్ 417 కింద ప్రతి నిందితునికి రూ.1000/- జరిమానా విధించగా, జరిమానా



చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుంద న్నారు. ఈ విధంగా మొత్తం గా నిందితులకు 6 నెలల జైలు శిక్షతో పాటు మొత్తం రూ.10,500/- జరిమానా విధించబడిందని తెలిపారు. కేసును దర్యాప్తు చేసి దోషులకు శిక్ష పడే విధంగా చేసిన పోలీసులకు కోర్టు సిబ్బందికి ఆయ న కృతజ్ఞతలు తెలిపారు. ఈ స మావేశంలో నేలపట్ల సత్యనా రా యణ, కంది సూర్యనారాయణ నే లపట్ల రామయ్య, నేలపట్ల రఘు నాథం పగిడిపాల చంద్రయ్య చిం తకుంట్ల చంద్రం దుగ్యాల లక్ష్మీ నారాయణ కందిగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ 19వ సీజన్‌కు అంతా సిద్ధం



ఐపీఎల్ ట్రోఫీ సాధనకు ఇరుజట్లలో తొలి అడుగు ఎవరు వేస్తారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఐపీఎల్ కొత్త సీజన్ ఆరంభ మ్యాచ్ లో అదరగొట్టేదెవరు? బెదిదేరి ఎవరు? ఐపీఎల్ లో ఈ రెండు జట్లు ఎన్ని సార్లు తలపడ్డాయి? ఏ జట్టు ఎన్నిసార్లు గెలిచిందనేది అభిమానులు లెక్కలు వేసుకుంటున్నారు. ఇక ఐపీఎల్ అంటే బౌండరీల మోత... సిక్సర్ల హోరుతో బ్యాటర్ల విన్యాసాలు... ప్రమాదకర బంతుల్ని సంధించే బౌలర్లు పడగొట్టే వికెట్లు... చూసే అభిమానుల్ని కేరింతలు కొట్టించబోతున్నాయి. ఒక్కో జట్టుది ఒక్కో ప్రత్యేకత... ఆటగాళ్లది ప్రత్యేక శైలి. ఐపీఎల్ 18 ఏళ్ల చరిత్రలో రికార్డుల సృష్టిలో ఏ జట్టుకు ఆజట్టే ప్రత్యేకమని చెప్పవచ్చు. ఆటగాళ్లు మారిపోయినా.. ఆయా జట్ల తరఫున ఆడినపుడు సాధించిన రికార్డులు చెక్కుచెదరని రికార్డులుగా నిలిచిపోయాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తరఫున 18 ఏళ్లు పూర్తి చేసుకుని 19వ సీజన్లో ఆడే ఒకే ఒక ఆటగాడిగా విరాట్ కోహ్లీ ఎవర్‌గ్రీన్ ఐపీఎల్ రికార్డు సొంతం చేసుకున్నారు. సుదీర్ఘకాలం ఒకే జట్టు తరఫున... ఆడటమే కాదు... అన్ని సీజన్లలో కలిపి అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్ గా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18 సీజన్లను పూర్తి చేసుకుంది. ఈ అన్ని సీజన్లలో ప్రాతినిధ్యం వహించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు – డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ పేరు మార్చుకుని ఐపీఎల్ లో స్థిరపడి సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటిదాకా ఐపీఎల్ లో అత్యధిక స్కోర్లు, అతి తక్కువ పరుగులు చేసిన సందర్భాలున్నాయి. ఐపీఎల్ రికార్డ్స్ ప్రకారం రాయల్ ఛాలెంజర్స్ జట్టు 273 మ్యాచులు ఆడి 133 మ్యాచుల్లో విజయం సాధించింది. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు 197 మ్యాచులను ఆడి 93 విజయాలను సొంతం చేసుకుంది. పేరు మారినా... డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ జట్టు .... సన్ రైజర్స్ హైదరాబాద్.. వేర్వేరు పేర్లతో ఐపీఎల్ లో ట్రోఫీలను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై విజయం సాధించి చేజిక్కించుకున్నాయి. రెండు సందర్భాల్లోనూ ప్రత్యర్థి జట్టుగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పరాజయాన్ని చవిచూసింది. 2009 ఐపీఎల్ సీజన్ ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ పై రోహిత్ శర్మ సారథ్యంలో డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. 2016లో రాయల్ ఛాలెంజర్స్ పై డేవిడ్ వార్నర్ సారథ్యంలో సన్ రైజర్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. 2025 ఐపీఎల్ సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్ జట్టు పై రజత్ పాటిదర్ సారథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీని తొలిసారిగా ముద్దాడింది.సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ మ్యాచుల్లో బెంగళూరు జట్టుతో పోటీపడి చారిత్రక పరుగుల రికార్డును సొంతం చేసుకుంది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా 2024 ఐపీఎల్ సీజన్లో మార్చి 30వ తేదీన హైదరాబాద్ చారిత్రక రికార్డు సృష్టించింది. మూడు వికెట్లను కోల్పోయిన హైదరాబాద్ జట్టు ఐపీఎల్ లోనే అత్యధికగంగా 287 పరుగులు సాధించి సరికొత్త రికార్డును క్రియేట్ చేసింది. ఆ మ్యాచులో హైదరాబాద్ ఆటగాడు... ట్రావిస్ హెడ్ 41 బంతుల్లో అద్భుతమైన సెంచరీ చేసి ఆ మ్యాచులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఏడు వికెట్ల నష్టానికి 262 పరుగులతో సరిపెట్టుకుంది. ఐపీఎల్ లో గడిచిన 24 మ్యాచుల్లో విన్నింగ్ హిస్టరీని పరిశీలిస్తే... రాయల్ చాలెంజర్స్ పై సన్ రైజర్స్ హైదరాబాద్ దే పైచేయిగా ఉంది. ఫస్ట్ బ్యాటింగ్ అయినా... లక్ష్యాన్ని చేదించే సమయంలోనూ బెంగళూరు జట్టుపై హైదరాబాద్ జట్టే విజయవకాశాలను చేజిక్కించుకుంది. 24 మ్యాచుల్లో 13 మ్యాచులను సన్ రైజర్స్ హైదరాబాద్ పైచేయి సాధిస్తే... 11 మ్యాచులను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించింది. సన్ రైజర్స్ 166 సగటు పరుగులు కాగా... బెంగళూరు జట్టు సగటు పరుగులు 162గా నమోదైంది. జట్టు పరంగా అత్యధిక స్కోరు సాధనలోనూ సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టే 287 పరుగులతో అగ్రస్థానంలో నిలించింది. 262 పరుగులతో బెంగళూరు జట్టు తర్వాత స్థానంలో నిలిచింది. అత్యల్ప స్కోరు సాధనలోనూ 72 పరుగులతో సన్ రైజర్స్ హైదరాబాదే పైచేయిగానిలిచింది. బెంగళూరు జట్టు 68 పరుగులు చేసి రెండో స్థానంలో నిలిచింది.



# ఐపీఎల్ నుంచి బెన్ డకెట్ అవుట్

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు బిగ్ షాక్..

ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్‌డౌన్ కొనసాగుతున్న వేళ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లండ్ స్టార్ ఓపెనర్ బెన్ డకెట్ వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంతో టోర్నమెంట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడంతో బెన్ డకెట్ ఐపీఎల్ కెరీర్ ప్రమాదంలో పడింది.ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రూ.2 కోట్ల భారీ ధరకు బెన్ డకెట్‌ను కొనుగోలు చేసింది. టాపార్డర్‌లో జట్టుకు బలాన్నిస్తాడని భావించిన నేపథ్యంలో బెన్ డకెట్ అనూహ్య నిర్ణయాన్ని తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ సీజన్ కోసం డకెట్ తనను తాను శారీరకంగా, మానసికంగా సిద్ధం చేసుకోవాలని.. అందుకే ఈ సీజన్ ఆడటం లేదని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు.బీసీసీఐ గతేడాది ప్రవేశపెట్టిన కఠిన నిబంధనల ప్రకారం.. వేలంలో అమ్ముడుపోయిన ఏ విదేశీ ఆటగాడైనా, సరైన వైద్య కారణాలు లేకుండా టోర్నీ ప్రారంభానికి ముందు తప్పుకుంటే వారిపై రెండేళ్ల పాటు నిషేధం విధిస్తారు. ఈ నిబంధన అమలైతే బెన్ డకెట్ ఐపీఎల్ 2026తో పాటు 2027, 2028 వేలంలో కూడా పాల్గొనే అవకాశం ఉండదు. బెన్ డకెట్ నేరుగా 2029 ఐపీఎల్ సీజన్‌లోనే మళ్లీ ఎంట్రీ ఇవ్వగలడు. గతంలో హ్యారీ బ్రూక్ కూడా ఇలాంటి చర్యలనే ఎదుర్కోవడం గమనార్హం.తన నిర్ణయంపై స్పందిస్తూ బెన్ డకెట్ భావోద్వేగపూరిత పోస్ట్ చేశాడు. “ఇది చాలా కఠినమైన నిర్ణయం. ఇంగ్లండ్ తరఫున ఆడటమే నా మొదట ప్రాధాన్యత. అంతర్జాతీయ సీజన్ కంటే ముందు నేను శారీరకంగా, మానసిక దృఢంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఢిల్లీ ఫ్రాంచైజీకి, అభిమానులకు కలిగిన ఇబ్బందికి క్షమాపణలు కోరుతున్నాను.” అని బెన్ డకెట్ పేర్కొన్నాడు. ఇటీవల జరిగిన యాషెస్ సిరీస్‌లో బెన్ డకెట్ 10 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 20.20 సగటుతో పరుగులు చేసి బెన్ డకెట్ పేలవ ప్రదర్శన కనబరిచాడు.ఓపెనింగ్‌లో మెరుపులు మెరిపిస్తాడని ఆశించిన బెన్ డకెట్ దూరం అవ్వడంతో ఢిల్లీ జట్టు బ్యాలెన్స్ దెబ్బతింది. ఇప్పుడు హుటాహుటిన డకెట్ స్థానంలో మరో విదేశీ ప్లేయర్‌ను వెతరాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఇలాంటి నిర్ణయాల పట్ల చాలా కఠినంగా ఉంటోంది. ఎందుకంటే ఫ్రాంచైజీలు వేలంలో ప్లాన్ చేసుకున్న వ్యూహాలు దెబ్బతింటాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఆర్సీబీ నూతన చైర్మన్‌గా ఆర్యమన్ బిర్లా

ఐపీఎల్ చరిత్రలోనే ఓ సరికొత్త అధ్యాయం మొదలైంది. క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన జట్లలో ఒకటైన ఆర్సీబీ యాజమాన్యం మారింది. ఆదిత్య బిర్లా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం సుమారు 1.78 బిలియన్ డాలర్లు(రూ.16 వేల కోట్లకు పైగా) భారీ మొత్తాన్ని వెచ్చించి ఈ జట్టును కొనుగోలు చేసింది. బ్రిటన్‌కు చెందిన దయాజియో అనుబంధ సంస్థ 'యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్' నుంచి ఆర్సీబీ పురుషుల, మహిళల జట్లపై పూర్తి 100 శాతం వాటాను ఈ కన్సార్టియం సొంతం చేసుకుంది. ఈ భారీ ఒప్పందంతో ఐపీఎల్ జట్ల విలువ ఒక్కసారిగా ఆకాశాన్ని తాకింది.ఈ కీలక మార్పు తర్వాత ప్రఖ్యాత పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమారుడు ఆర్యమన్ బిర్లా(28) ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆర్యమన్ బిర్లా కేవలం వ్యాపార కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి మాత్రమే కాదు.. ఆయనకు క్రికెట్‌తో అనుబంధం ఉంది. మధ్యప్రదేశ్ తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడిన అనుభవం ఆర్యమన్ బిర్లాకు ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో బెంగాల్ జట్టుపై సెంచరీ సాధించిన రికార్డు కూడా ఆయన పేరిట నమోదైంది. ప్రస్తుతం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్‌తో కలిసి గతంలో ఆయన డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం విశేషం.ఆర్యమన్ బిర్లా ప్రయాణం చాలా ఆసక్తికరంగా సాగింది. 2018 ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆయనను రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే ఆ సమయంలో ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా రాలేదు. 2020లో తీవ్ర మానసిక ఒత్తిడి కారణంగా క్రికెట్ నుంచి విరామం తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ తనను తాను అర్థం చేసుకోవడానికి ఆ విరామం తీసుకున్న ఆర్యమన్ బిర్లా.. ఇప్పుడు తన తండ్రి వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తూనే.. ఏకంగా ఓ ఐపీఎల్ జట్టుకే అధిపతిగా తిరిగి రావడం క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ కొనుగోలులో ఆదిత్య బిర్లా గ్రూప్‌తో పాటు టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్, అమెరికాకు చెందిన డేవిడ్ బ్లిట్జర్ 'బోల్డ్ వెంచర్స్', బ్లాక్‌స్టోన్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ భాగస్వాములుగా ఉన్నాయి. క్రీడలు, మీడియా, వ్యాపార రంగాలలో ఉన్న అనుభవాన్ని రంగరించి ఆర్సీబీని అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టాలని వీరు భావిస్తున్నారు. ఆర్సీబీ ఎదుగుదలలో భాగస్వామి కావడం తన అదృష్టమని ఆర్యమన్ బిర్లా పేర్కొన్నారు.



# రెండో ట్రోఫీపై సన్‌రైజర్స్ కసరత్తు



ఐపీఎల్ 19వ సీజన్ సమరం ఇంకో మూడు రోజుల్లోనే మొదలవ్వనుంది. మార్చి 28న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీతో జరిగే తొలి మ్యాచ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది. అయితే 2013లో వచ్చిన సన్?రైజర్స్? తొలిసారి 2016లో ఛాంపియన్?గా నిలిచింది. వార్నర్ కెప్టెన్సీలో సన్?రైజర్స్? టైటిల్ ముద్దాడింది. ఇక 2018, 2024లో రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఈ మూడు సీజన్లు మినహా ఆరెంజ్ ఆర్మీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. గత సీజన్‌లో అద్భుతమైన బ్యాటింగ్ లైనప్‌తో బరిలోకి దిగినా, కీలక సమయాల్లో తడబడి ప్లేఆఫ్స్‌కు చేరడంలో విఫలమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఉన్న అతిపెద్ద బలం బ్యాటింగ్ ఆర్డర్. ముఖ్యంగా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ ఓపెనింగ్ జోడీ పవర్‌ప్లేలో ప్రత్యర్థి బౌలర్లను వణికించగలరు. వీరిద్దరితో పాటు వికెట్ కీపర్ బ్యాటర్లు ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ తోడవ్వడం జట్టుకు కొండంత అండ. ఈ నలుగురు బ్యాటర్ల టీ20 స్ట్రైక్ రేట్ 150 కంటే ఎక్కువగా ఉండటం విశేషం. ఏ ఒక్కరు క్రీజులో నిలదొక్కుకున్నా స్కోరు బోర్డు పరుగులు పెట్టడం ఖాయం. పవర్‌ప్లేలోనే మ్యాచ్ ఫలితాన్ని మార్చేయగల సత్తా ఈ బ్యాటింగ్ లైనప్‌కు ఉంది. గతేడాది సన్‌రైజర్స్ ఎదుర్కొన్న ప్రధాన సమస్య మిడిలార్డర్, లోయర్ ఆర్డర్ బ్యాటింగ్. టాప్ ఆర్డర్ బ్యాటర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చినా, ఆ తర్వాత వచ్చే ఆటగాళ్లు తక్కువ పరుగులకే ఔట్ అవ్వడం వల్ల జట్టు భారీ స్కోర్లు సాధించలేకపోయింది. ఈ సమస్యను అధిగమించేందుకు ఈసారి లియామ్ లివింగ్‌స్టన్, జేక్ ఎడ్వర్డ్స్ వంటి ఆల్ రౌండర్లను జట్టులోకి తీసుకున్నారు. ముఖ్యంగా లివింగ్‌స్టన్ రాకతో మిడిలార్డర్‌లో నిలకడ రావడంతో పాటు, అవసరమైనప్పుడు భారీ సిక్సర్లు కొట్టే అవకాశం ఉంటుంది. జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్ గాయం కారణంగా ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడం సన్‌రైజర్స్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. అయితే అతను కేవలం ఒక మ్యాచ్‌కే దూరం కావచ్చనే టాక్ వస్తోంది. మొదట అతను లేకుంటే బౌలింగ్ విభాగంలో అనుభవం తగ్గినట్లవుతుంది. ప్రస్తుతం కమిన్స్ స్థానంలో ఇషాన్ కిషన్ జట్టును నడిపించనున్నాడు. కమిన్స్ రెండో మ్యాచ్‌లో ఉంటాడా ఉండడా అనే విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. అయితే కమిన్స్ గాయం నుంచి కోలుకుని మళ్లీ పాత ఫామ్?ను చూపించాలి అంటే అంత సాధ్యం కాదు. ఇక మరోవైపు జయదేవ్ ఉనద్కత్, హర్షల్ పటేల్‌పై పనిభారం పెరిగింది. డెత్ ఓవర్లలో పరుగులను నియంత్రించడం ఈ ఇద్దరు భారతీయ పేసర్లకు సవాల్‌గా మారింది. హైదరాబాద్ జట్టు బలహీనతల్లో స్పిన్ బౌలింగ్ ప్రధానమైనది. హర్ష్ దూబే, జీషన్ అన్సారీ వంటి యువ స్పిన్నర్లు జట్టులో ఉన్నప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో వారికి పెద్దగా అనుభవం లేదు. లియామ్ లివింగ్‌స్టన్ పార్ట్‌టైమ్ స్పిన్నర్‌గా సాయపడగలడు కానీ, కీలక సమయాల్లో వికెట్లు తీయగల స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకపోవడం జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. ప్రత్యర్థి బ్యాటర్లు స్పిన్‌పై దాడి చేసే అవకాశం ఉన్నందున, ఈ యువ బౌలర్లు ఎలా రాణిస్తారనే దానిపైనే ఎస్‌ఆర్‌హెచ్ ప్లేఆఫ్స్ అవకాశాలు ఆధారపడి ఉన్నాయి. మ్యాచ్‌ను అద్భుతంగా ముగించే సరైన ఫినిషర్ లేకపోవడం కూడా ఎస్‌ఆర్‌హెచ్‌కు మైనస్‌గా కనిపిస్తోంది. నితీశ్ కుమార్ రెడ్డి, అనికేత్ వర్మ వంటి వారు ఉన్నప్పటికీ, వారు ఒత్తిడిలో ఎలా ఆడతారనేది చూడాలి. ముఖ్యంగా నితీశ్ కుమార్ ఫామ్?లో లేకపోవడం అతిపెద్ద మైనస్. అతను మునుపటిలాగా బాగా ఆడితేనే కీలకమైన మ్యాచ్?లలో పట్టు దొరుకుతుంది. అలాగే క్లాసెన్ లేదా లివింగ్‌స్టన్ చివరి వరకు ఉంటేనే జట్టుకు భారీ స్కోరు లభిస్తుంది. ఒకవేళ వీరు త్వరగా ఔట్ అయితే, మ్యాచ్‌ను ముగించే బాధ్యతను మోసే బాధ్యత నితీశ్ కుమార్ పైనే పడుతుంది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, లియామ్ లివింగ్‌స్టన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, అనికేత్ వర్మ, పాట్ కమిన్స్ (వస్తే), జయదేవ్ ఉనద్కత్, హర్షల్ పటేల్, జీషన్ అన్సారీ ఉండవచ్చు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా హర్ష్ దూబేను వాడే అవకాశం ఉంది. పేపర్ మీద బ్యాటింగ్ చాలా బలంగా కనిపిస్తున్నా, బౌలింగ్?లో మాత్రం కాస్త బలహీనంగా కనిపిస్తుంది.బ్యాటర్లు ఎంత పోరాడినా కీలక సమయాల్లో బౌలర్లు చేతులెత్తేస్తున్నారు. ముఖ్యంగా హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియంలో ఈ బౌలింగ్ యూనిట్ ఎంతవరకు రాణిస్తుందో చూడాలి. 2016 నాటి వైభవాన్ని మళ్లీ చూడాలంటే సన్‌రైజర్స్ ఈసారి బౌలింగ్ విషయంలో ఇంకా కష్టపడాలి. బ్యాటింగ్?పైనే ఆధారపడకుండా బౌలింగ్ విభాగం బాధ్యత తీసుకోవాలి. అలాగే అనుభవం లేని బౌలర్లు కీలక సమయాల్లో కట్టుదిట్టంగా బౌలింగ్ చేయాలి.

# అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టిన బ్యూటీ

టీమ్ ఇండియా స్టార్ ఆల్-రౌండర్ హార్దిక్ పాండ్యా సోదరుడు, ఆర్‌సీబీ స్టార్ ఆటగాడు క్రునాల్ పాండ్యా పుట్టినరోజు సందర్భంగా (మార్చి 24) పలువురు క్రికెటర్లు శుభాకాంక్షలు తెలిపారు. అయితే బర్త్‌డే రోజు సొంత తమ్ముడి వల్లే క్రునాల్ కలత చెందాడని అంటున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభం కాబోతోంది. ఇప్పటికే పాండ్యా బ్రదర్స్ తమ జట్లతో కలిసి ప్రాక్టీస్ మొదలెట్టేశారు. అయితే క్రునాల్ పాండ్యా పుట్టినరోజు సందర్భంగా తమ్ముడు హార్దిక్ పాండ్యా శుభాకాంక్షలు తెలపకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వారిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయని చర్చ జరుగుతోంది.క్రునాల్ పాండ్యా పుట్టినరోజున, అతని భార్య పంఖురి శర్మ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ షేర్ చేసి అతనికి శుభాకాంక్షలు తెలిపారు. “నీ మనసు, నీ ప్రేమ, అన్నీ నాకు తెలుసు. ఆ విషయాన్ని నీకు గుర్తు చేయాలనుకుంటున్నాను. నువ్వు చాలా అందమైన జీవితాన్ని గడిపావు. కుటుంబం, క్రికెట్‌తో సహా ప్రతీదాన్నీ నువ్వు ప్రశాంతంగా, ధైర్యంగా నిర్వహిస్తావు,” అని పంఖురి శర్మ పోస్ట్ చేసింది. భార్య పంఖురి శర్మ పెట్టిన ఎమోషనల్ పోస్ట్‌కు భర్త కృనాల్ పాండ్యా కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ క్రమంలో కృనాల్ పాండ్యా సోదరుడు హార్దిక్ పాండ్యా అసలు ఎక్కడున్నాడనే ప్రశ్న తలెత్తుతోంది. ఎందుకంటే ప్రతి ఏటా కృనాల్ పాండ్యా పుట్టినరోజున అందరూ సంతోషంగా కలిసి ఉంటారు. కానీ ఈసారి హార్దిక్ పాండ్యా కనీసం విషెస్ చెప్పలేదని ఫ్యాన్స్ అంటున్నారు. హార్దిక్ పాండ్యా వదిన పంఖురి శర్మ పోస్ట్ చేసిన ఫోటో తర్వాత, 'హార్దిక్ పాండ్యా ఎక్కడ?', 'అతను క్రునాల్ పాండ్యాకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఎందుకు చెప్పలేదు?' వంటి ప్రశ్నలను అభిమానులు అడుగుతున్నారు. ఈలోగా, హార్దిక్ పాండ్యా సోషల్ మీడియా ఖాతాలను కూడా పరిశీలించగా, అతను క్రునాల్ పాండ్యాకు ఒక్క శుభాకాంక్షలు కూడా చెప్పలేదని స్పష్టమవుతోంది. ఒకప్పుడు వాళ్లిద్దరూ తమ పుట్టినరోజులను కలిసి జరుపుకునేవారు. చాలా కార్యక్రమాలలో ఇద్దరూ కలిసే కనిపించేవారు. కానీ హార్దిక్ జీవితంలోకి మహికా శర్మ వచ్చినప్పటి నుండి, ఆ ఇద్దరు సోదరుల మధ్య మనస్పర్థలు వచ్చాయని వదంతులు వస్తున్నాయి. పాండ్యా సోదరుల మధ్య పెద్ద గొడవ జరిగిందని సోషల్ మీడియాలో చాలా చర్చ జరుగుతోంది. కానీ ఈ గొడవకు ఖచ్చితమైన కారణం తెలియరాలేదు.






## డైరెక్టర్లపై సెటైర్లు వేసిన పటేల్ బ్యూటీ!

బాలీవుడ్ సీనియర్ నటి అమీషా పటేల్ చిత్ర పరిశ్రమలోని ప్రస్తుత పోకడలపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. నేటి కాలపు దర్శకులు నటీనటులను ఎంచుకునే విధానంపై ఆమె వేసిన సెటైర్లు ఇండస్ట్రీలో చర్చకు దారి తీస్తున్నాయి. ప్రతిభ కంటే సోషల్ మీడియా ఫాలోయింగ్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ అమ్మడు చేసిన విమర్శలు నెటిజన్లను ఆలోచింపజేస్తున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్‌లో కాస్టింగ్ అనేది కేవలం నటన ఆధారంగా కాకుండా ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్యపై ఆధారపడి జరుగుతోందని అమీషా అసహనం వ్యక్తం చేశారు. -ఈ రోజుల్లో చాలా మంది దర్శకులు కేవలం ఇన్‌స్టాగ్రామర్లనే సినిమాల్లోకి తీసుకుంటున్నారు. ఒక నటుడికి ఎన్ని మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారన్నదే ముఖ్యం తప్ప వారికి ఎంత నటన వచ్చు అనేది ఎవరూ చూడటం లేదు- అంటూ ఆమె నేటి ట్రెండ్‌పై ఘాటు గా స్పందించారు. ఇదే క్రమంలో అమీషా ధురందర్ 2 దర్శకుడు ఆదిత్య ధర్ పై ప్రశంసల వర్షం కురిపించారు. మిగతా దర్శకులలా కాకుండా ఆదిత్య ధర్ కేవలం నటన సామర్థ్యం ఉన్న నిజమైన నటులను మాత్రమే తన సినిమా కోసం ఎంచు కున్నారని కొనియాడారు. సోషల్ మీడియా పాపులారిటీకి పడిపోకుండా పాత్రకు ఎవరు న్యాయం చేస్తారనే కోణంలోనే ఆయన నటీనటుల ఎంపిక చేశారని అందుకే ధురందర్ 2 అంతటి ఘన విజయం సాధించిందని విశ్లేషించారు. అమీషా చేసిన ఈ వ్యాఖ్యలు బాలీవుడ్‌లోని ఇన్‌ఫ్లుయెన్సర్ కల్చర్ పై నేరుగా దాడి చేసినట్లుగా ఉన్నాయి. కేవలం రీల్స్ చేస్తూ ఫేమస్ అయిన వారిని సినిమాల్లోకి తీసుకురావడం వల్ల నటనకు ప్రాధాన్యత తగ్గిపోతుందని దీనివల్ల సినిమా నాణ్యత దెబ్బతింటుందని ఆమె హెచ్చరించినట్లు ఉందంటున్నారు. ఆదిత్య ధర్ వంటి దర్శకులు పరిశ్రమకు మార్గదర్శకంగా నిలవాలని నటనను నమ్ముకున్న వారికే అవకాశాలు ఇవ్వాలని అమీషా కోరారు.మొత్తానికి పటేల్ బ్యూటీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇండస్ట్రీలోని కొత్త , పాత తరం మధ్య ఉన్న అభిప్రాయ భేదాలను స్పష్టం చేస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లతో బాక్సాఫీస్ వద్ద విజయాలు రావని, కేవలం నటన , కంటెంట్ మాత్ర మే సినిమాను కాపాడతాయని ఆమె చాటి చెప్పారు.

## దురంధర్ -2 కలెక్షన్ల సునామి



బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ఈ సినిమా కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ, రికార్డులను తిరగరాస్తోంది. ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 919 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం విశేషం. ఇందులో ఇండియాలోనే రూ. 695 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు నమోదు చేయడం సినిమా దూకుడుకు నిదర్శనం. వీక్‌డేస్‌లో కూడా కలెక్షన్లు ఏ మాత్రం తగ్గడం లేదు. ఐదో రోజు రూ. 65 కోట్లు, ఆరవ రోజు రూ. 56 కోట్లకు పైగా నెట్ కలెక్షన్లు రాబట్టింది. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'ధురంధర్ 2' దూసుకుపోతోంది. ఇప్పటికే రూ. 200 కోట్ల మార్క్‌ను దాటేసి, గ్లోబల్ స్థాయి-ంలో భారీ వసూళ్లను అందుకుంటోంది. ఈ వేగాన్ని చూస్తుంటే, కేవలం వారం రోజుల్లోనే రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయం అని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే అత్యధిక వేగంగా వారం రోజుల్లోనే వెయ్యి కోట్లు రాబట్టిన చిత్రంగా సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయనుంది ధురంధర్ 2. సుమారు నాలుగు గంటల భారీ రన్‌టైమ్ ఉన్నప్పటికీ, ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరించడం విశేషం. మొదటి భాగం సుమారు రూ. 1400 కోట్ల వసూళ్లు సాధించిన నేపథ్యంలో, 'ధురంధర్ 2' రూ. 2000 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. బాలీవుడ్‌లో హిట్ సినిమాలకు లాంగ్ రన్ ఉండటం ఈ అంచనాలకు బలం ఇస్తోంది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ తన పవర్‌ఫుల్ యాక్షన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోగా, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్. మాధవన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో మెప్పించారు. మొత్తానికి 'ధురంధర్ 2' భారతీయ సినీ చరిత్రలో కొత్త రికార్డులను సృష్టించే దిశగా దూసుకెళ్తోంది.

## స్టన్నింగ్ స్టైల్‌లో నభా నటేష్

టాలీవుడ్ 'ఇస్మార్ట్' బ్యూటీ నభా నటేష్ తన సెకండ్ ఇన్నింగ్స్‌ను గట్టిగానే ప్లాన్ చేస్తోంది. యాక్సిడెంట్ వల్ల సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు వరుస పాన్ ఇండియా ప్రాజెక్టులతో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు సోషల్ మీడియాలో తన గ్లామర్ పవర్ చూపిస్తోంది. తాజాగా పలుచని చీరలో నభా షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ఆ స్టన్నింగ్ ఫోటోలు, ఆమె కెరీర్ విశేషాలు మీకోసం. 'నన్ను దోచుకుందువటే' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన నభా నటేష్, మొదటి చూపులోనే కుర్రాళ్ల మనసు దోచుకుంది. ఇక పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమా ఆమె కెరీర్‌నే మార్చేసింది. ఆ సినిమాలో తన నటనతో, గ్లామర్‌తో ఊహించని పాపులారిటీని సొంతం చేసుకుంది. అయితే, దురదృష్టవశాత్తూ ఒక భారీ ప్రమాదానికి గురవ్వడంతో రెండేళ్ల పాటు ఇండస్ట్రీకి దూరంగా ఉండాల్సి వచ్చింది. కానీ, పట్టుదలతో మళ్ళీ కోలుకుని, ఇప్పుడు మునుపటి కంటే రెట్టింపు ఉత్సాహంతో మన ముందుకు వస్తోంది. సినిమా కబుర్లు పక్కన పెడితే, నభా తన ఇన్స్టాగ్రామ్ ఫోటోలతో ఎప్పుడూ వార్తల్లోనే ఉంటుంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఉల్లిపొర లాంటి పలుచని చీర కట్టుకుని, వయ్యారాలు ఒలకబోస్తూ తన అందచందాలతో అభిమానులను మెస్మరైజ్ చేసింది. నభా స్టన్నింగ్ స్టైల్ చూసి ఫిదా అవుతున్న నెటిజన్లు 'బ్యూటీ క్వీన్', 'సూపర్ లుక్' అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ట్రెడిషనల్ లుక్ లోనూ ఇంత హాట్ గా కనిపించడం కేవలం నభాకే సాధ్యమని ఫ్యాన్స్ తెగ పొగిడేస్తున్నారు.



## సర్కే చునార్ తేరీ సర్కేలో అశ్లీలం తెలియదు

### దర్శకుడు ప్రేమ్ స్పందన



ప్రేమ్ దర్శకత్వంలో రాబోతున్న 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన విషయం తెలిసిందే.అన్ని వేదికల్లోనూ ఈ పాటను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అధికారులను ఆదేశించింది. తాజాగా ఈ పాట వివాదంపై దర్శకుడు ప్రేమ్ స్పందించారు. తనకు కూడా ఆ హిందీ పాట లిరిక్స్ అర్థం తెలియదని అన్నారు. 'ఈ పాట ఐదు భాషల్లో విడుదలైంది. కన్నడలో లిరిక్స్ నేను రాశా. హిందీపై నాకు పట్టులేదు. అందుకే వాటి అర్థం తెలియదు. ప్రస్తుతం దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఒకవైపు యుద్ధం, మరోవైపు గ్యాస్ కొరత.. ఇలాంటి వాటి గురించి చర్చించుకుందాం. అంతేగానీ, ఈ పాట లిరిక్స్‌ను వివాదం చేయాల్సిన అవసరం లేదు' అని అన్నారు. ఇక ఉద్దేశపూర్వకంగానే దీన్ని వివాదం చేస్తున్నారంటూ వస్తోన్న వార్తలను ప్రేమ్ ఖండించారు. తాను వివాదాలకు దూరంగా ఉంటానన్నారు. ఇది ఎమోషనల్ మూవీ అని.. ఇందులో ఆ పాట కేవలం పార్టీలో భాగంగా సరదాగా ఉంటుందని చెప్పారు. ఇటీవల ఈ అంశంపై ప్రేమ్ భార్య రక్షిత కూడా స్పందించిన విషయం తెలిసిందే. గతంలో 'పీలింగ్స్', 'డ్రీమమ్ వేకపమ్', 'చోళీ కే పీచే' వంటి వందలాది పాటలు వచ్చినప్పుడు అందరికీ అవి సాధారణంగానే అనిపించాయని.. ఇప్పుడెందుకు ఈ పాట విషయంలో ఇలా చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. ధ్రువ్ సర్జా కథానాయకుడిగా నటించిన ఈ మూవీలో నోరా ఫతేహి, సంజయ్‌దత్ కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 30న ఈ సినిమా విడుదల కానుంది.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA